



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






AP Non Resident Telugu Society

## ప్రతి ప్రవాసాంధ్రుని భద్రత మా బాధ్యత

ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రవాసాంధ్రులకు APNRTS తక్షణ సహాయం అందించేందుకు చర్యలు చేపట్టింది. తాత్కాలికి వసతి, భద్రత మరియు అవసరమైన సహాయం అందుబాటులో ఉంటుంది.




అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంప్రదించగలరు

0863-2340678

+91 85000 27678

helpline@apnrts.com


ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS)


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక సీఎస్‌గా
## విజయానంద్ బాధ్యతల స్వీకరణ
- వివరాలు 5 లో.

# సమర్థ పాలనకు ఏఐ



- అన్ని శాఖల్లోనూ వినియోగ అనుసంధానం
- డ్రోన్, సీసీ టీవీ, శాటిలైట్ డేటా సమీకృతానికి ఓ మెకానిజం
- వేసవి దృష్ట్యా ఆర్టీసీ బస్టేషన్లలో తాగునీటిపై శ్రద్ధపెట్టండి
- ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు

2



అంగరంగ వైభవంగా మంగళగిరి
## లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం
పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి లోకేష్ దంపతులు



3

## గల్ఫ్ తెలుగువారికి టీడీపీ అండ



- ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ సహాయక చర్యలు
- పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 24/7 హెల్ప్‌లైన్
- రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు


6



## మహిళా భద్రతే సమాజ భద్రత
- సమస్యలను ఎదుర్కొనే ధైర్యం, శక్తీ అవసరం
- మహిళల రక్షణే ప్రభుత్వ ప్రాధాన్యం
- మహిళా భద్రత వారోత్సవాల్లో హోంమంత్రి అనిత

6

# సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి



- పశ్చిమాసియా యుద్ధప్రాంతాల్లో చిక్కుకున్నవారికి సీఎం సూచన
- వివిధ దేశాల్లో చిక్కుకున్న రాష్ట్ర ప్రజల రక్షణకు ప్రభుత్వ చర్యలు
- ఏపీఎన్ఆర్టీ, ఆర్టీజీఎస్‌కు బాధ్యతలు అప్పగించిన చంద్రబాబు
- కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ఆదేశం

2



ఎన్టీఆర్, సీబీఎన్‌తోనే
## సీమ అభివృద్ధి
- టీడీపీ హయాంలోనే సాగునీటి ప్రాజెక్టులు
- వైసీపీ హయాంలో సర్వనాశనం చేశారు
- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

4

## రైతాంగానికి శుభవార్త




- 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- దశలవారీగా ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం
- సాగునీటి భద్రతకు భరోసాతో మేలు
- సీఎంకు మంత్రి అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు

4

## లిఫ్ట్ పేరుతో దోపిడీకి జగన్ తెర
బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

4



# సమర్థ పాలనకు ఏఐ


- అన్ని శాఖల్లోనూ వినియోగ అనుసంధానం
- డ్రోన్, సీసీ టీవీ, శాటిలైట్ డేటా సమీకృతానికి ఓ మెకానిజం
- వేసవి దృష్ట్యా ఆర్టీసీ బస్టేషన్లలో తాగునీటిపై శ్రద్ధపెట్టండి
- ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్థత మరింత పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... వివిధ అంశాలపై చర్చించారు. డ్రోన్, సీసీ టీవీ కెమెరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసి... వినియోగించుకునేలా ఒక మెకానిజం తీసుకురావాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు, పనితీరు మెరుగు పరుచుకునేందుకు అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తం కావాలని, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్ స్టేషన్లలో తాగునీటికి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గరనుంచి గమ్యస్థానం చేరేవరకు ప్రయాణం సౌకర్యవంతంగా జరిగేలా పరిస్థితులు ఉండాలన్నారు. అటు పెన్షన్ల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అట్టడుగుస్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే, ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా, అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి తప్ప, పదేపదే ఒకేరకమైన సమాచారం కోసం ప్రజలను, ప్రభుత్వ సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మరోవైపు రాష్ట్రంలో వాట్సాప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాట్సాప్ సేవల సంఖ్యను 953కి పెంచినట్టు తెలిపారు. అయితే వీటన్నింటినీ సులభంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి

- పశ్చిమాసియా యుద్ధప్రాంతాల్లో చిక్కుకున్నవారికి సీఎం సూచన
- వివిధ దేశాల్లో చిక్కుకున్న రాష్ట్ర ప్రజల రక్షణకు ప్రభుత్వ చర్యలు
- ఏపీఎన్ఆర్టీ, ఆర్టీజీఎస్‌కు బాధ్యతలు అప్పగించిన చంద్రబాబు
- కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ఆదేశం



అమరావతి (చైతన్య రథం): పశ్చిమాసియాలో తలెత్తిన యుద్ధం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్ర ప్రజలు సురక్షితంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. దీనిపై ఆర్టీజీఎస్ అధికారులు, ఎపీఎన్ఆర్టీ ప్రతినిధులతో క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. సౌదీ అరేబియా, దుబాయ్, ఖతార్, కువైట్ తదితర దేశాల్లోని రాష్ట్ర ప్రజలు యుద్ధం కారణంగా ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఇందుకోసం కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అక్కడ చిక్కుకున్న వారిని సంప్రదించి, తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం నిర్దేశించారు. సహాయక చర్యల విషయంలో ఏపీఎన్ఆర్టీ, ఆర్టీజీఎస్ కలిసి పనిచేయాలని, నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని అధికారులకు సీఎం చెప్పారు. కేంద్రం ద్వారా ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి, అందరూ సురక్షితంగా ఉండేలా చూడాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన రాష్ట్ర ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఎయిర్ పోర్టులు మూసివేయడం, విమాన సర్వీసుల రద్దుతో వెంటనే రాష్ట్రానికి తిరిగి వచ్చే పరిస్థితులు లేనందున, పరిస్థితులు చక్కబడేవరకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, దీనికి ఏపీ ఎన్ఆర్టీ సహకరిస్తుందని సీఎం చెప్పారు.

### హెల్ప్ లైన్ నెంబర్ 0863-2340678

గల్ఫ్ దేశాల్లో రాష్ట్ర ప్రజల రక్షణకు ప్రభుత్వం ఏపీ ఎన్ఆర్టీతో కలిసి చర్యలు చేపట్టింది. వారికి సహాయం కోసం 0863-2340678 హెల్ప్ లైన్ నెంబర్, 85000 27678 వాట్సాప్ నెంబర్‌ను 24 గంటలు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఏపీ ఎన్ఆర్టీ కో-ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి కల్పిస్తున్నారు.

ప్రవాసాంధ్రులు సంప్రదించిన వెంటనే ఏపీ ఎన్నార్టీ వారికి తక్షణం సహాయ సహకారాలు అందించేలా ఏర్పాట్లు చేసింది. హెల్ప్ లైన్ నెంబర్లతోపాటు helpline@apnrts.com, support@apnrts.com, info@apnrts.com ఈ మెయిళ్లు, https://apnrts.ap.gov.in వెబ్‌సైట్‌ను కూడా సంప్రదించవచ్చు. ఈ సమీక్షలో ఆర్టీజీఎస్ అధికారులు, ఎన్ఆర్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభినందనలు టీచర్

### విద్యా, ఐటీ మంత్రి నారా లోకేష్ ట్వీట్



అమరావతి (చైతన్య రథం): పిల్లలకు స్కూలు, చదువుపట్ల ఆసక్తికలిగేలా బొమ్మల బోధనా విధానాన్ని రూపొందించుకుని అమలు చేస్తున్న అరుణకుమారికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "శ్రీకాకుళం జిల్లా జి సిగడాం మండలం పున్నాం పంచాయతీ బూటుపేట ప్రాథమిక పాఠశాల్లో ప్రధానోపాధ్యాయిని కూర్మాన అరుణకుమారి సృజనాత్మకంగా బొమ్మలు, షార్ట్ ఫిల్మ్, వర్కింగ్ మోడల్స్‌తో పాఠాలను పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్న తీరు ప్రశంసనీయం. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్, రాష్ట్ర-జాతీయస్థాయి విద్యా శిక్షణల్లో కేఆర్పీగా, మాడ్యూల్ రచయితగా, ఈ-కంటెంట్ సృష్టికర్తగా అరుణకుమారి టీచర్ ఎనలేని కృషి చేస్తున్నారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ లక్ష్యానికి మీరంతా స్ఫూర్తిప్రదాతలు. ఉత్తమ విద్యా విధానాన్ని, భోధనా తీరును అమలు చేస్తున్న టీచర్‌కు అభినందనలు" అని పేర్కొన్నారు.









# అంగరంగ వైభవంగా మంగళగిరి
# లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

## పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి లోకేష్ దంపతులు


మంగళగిరి (చైతన్య రథం): మంగళగిరిలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి 12 గం.లకు దేవస్థానం ఉత్సవ ప్రాంగణంలో నిర్వహించిన శ్రీవారి కళ్యాణ మహోత్సవంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ప్రభుత్వం తరపున లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య స్వామి కళ్యాణాన్ని తిలకించి ప్రత్యేక ఆశీర్వచనాలు పొందారు. అంతకుముందు దేవాలయ ప్రాంగణానికి చేరుకున్న విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ బ్రాహ్మణి దంపతులకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. స్వామి దివ్య కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.















# లిఫ్ట్ పేరుతో దోపిడీకే జగన్ తెర



- సీమ ఎత్తిపోతల ఆగటానికి కారణం ఆయనే
- రాయలసీమకు అసలైన ద్రోహి వారే
- అనాడే నిలదీసి ఉంటే పూర్తయి ఉండేది
- వైసీపీ నేతల రౌండ్ టేబుల్ డ్రామాలు
- అసెంబ్లీలో చర్చకు రమ్మంటున్నా పారిపోతున్నారు
- సీమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

పెనుకొండ(చైతన్యరథం): కమీషన్ల పేరుతో దోచుకోవడానికే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి జగన్ తెర తీశాడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ధ్వజమెత్తారు. ఎన్జీటీ అడ్డుకో వడంతో ఆ కుట్ర విఫలమైంది. 2020 అక్టోబర్‌లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిపేయాలంటూ ఎన్జీటీ స్టే ఇస్తే.. ఆ తరవాత మూడేళ్ల పాటు అధికారంలో ఉన్న జగన్ ఆ ప్రాజెక్టు గురించి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఇదే విషయమై ఆనాడే జగన్‌ను వైసీపీ శ్రేణులు నిలదీసి ఉంటే.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయ్యి ఉండేదని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి ముమ్మాటికీ జగనే కారణం..ఇప్పుడు రౌండ్ టేబుళ్ల సమావేశాలంటూ వైసీపీ శ్రేణులు చేస్తున్నదంతా డ్రామాలేనని విమర్శించారు. రాయలసీమను అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ క్యాంపు కార్యాల యంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జగన్ అవినీతి, అసమర్థ నిర్ణయాల వల్ల రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోయిందన్న విషయం అందరికీ తెలిసిందేనని గుర్తు చేశారు. ఇదే విషయమై ఆనాడే జగన్ ను రాయలసీమ ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు నిలదీయాల్సి ఉండాల్సింద న్నారు. జగన్ తీరుతో రాయలసీమ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. జగన్ రాయలసీమ ద్రోహి అని మండిపడ్డారు. ప్రస్తుతం రాయలసీమకు తాగు, సాగు నీరందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. వైసీపీ నాయకుల పొలాలకు నీరు వస్తుం దంటే అది కూడా సీఎం చంద్రబాబు చలవేనని స్పష్టంచేశారు.

**సీఎం చంద్రబాబుతోనే రాయలసీమ అభివృద్ధి**

రాయలసీమను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా 2014-19 మధ్య రాయల సీమ తాగు, సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,441 కోట్లు వెచ్చించారని గుర్తు చేశారు. తరవాత వచ్చిన జగన్ ఐదేళ్లలో కేవలం రూ. 2,011 కోట్లు మాత్రమే ఖర్చు చేశాడన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, రాయలసీమ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించింది. రూ.3,870 కోట్లతో హంద్రీ-నీవా కాలువను అభివృద్ధి కుప్పం వరకూ సాగు నీరందించాం. రాయ లసీమను హార్టీకల్చర్, పారిశ్రామిక, పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేశంలోకి వచ్చే విదేశీ పెట్టుబడుల్లో అత్యధిక శాతం ఏపీకే తరలొస్తున్నాయన్నారు. ఇందుకు కారణం సీఎం చంద్రబాబు విజనేనని కొనియాడారు. ప్రజా సమస్యలపై చర్చకు రావాలని సవాల్ విసురుతున్నా జగన్, ఆయన పార్టీ నేతలు పారిపోతున్నారని మండిపడ్డారు.

## టెన్త్‌లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- వార్డెన్‌ల పనితీరు, పారిశుద్ధ్యంపై
- తల్లిదండ్రుల్లో సంతృప్తి శాతం పెరగాలి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- సోషల్ వెల్ఫేర్ ఏఎస్‌డబ్ల్యూవోలతో సమీక్ష



కొండపి(చైతన్యరథం): టెన్త్ పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ప్రతి విద్యార్థి పాసవ్వాలని అన్ని హాస్టళ్లలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా సోషల్ వెల్ఫేర్ ఏఎస్‌డ బ్ల్యూవోలతో సమీక్ష నిర్వహించారు. టెన్త్ పరీక్షల్లో అన్ని హాస్టళ్లలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా యాక్షన్ ప్లాన్ రూపొందించి విద్యార్థులను సన్నద్ధం చేయాలి. విద్యార్థులకు వార్డెన్‌లు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి. మెనూ, వార్డెన్‌ల పనితీరు, పారిశుధ్య నిర్వహణపై ఐవీఆర్‌ఎస్ ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తు న్నాం. విద్యార్థుల సంతృప్తి పెంపే లక్ష్యంగా వార్డెన్ల పనితీరు, పారిశుధ్య నిర్వహణ ఉండాలి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శాని టేషన్ వర్కర్స్ నియమిస్తున్నాం. అన్ని హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. పీఎం అజయ్ కింద రాష్ట్రం లో 26 నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ ఎం.లక్ష్మ నాయక్, ఉమ్మడి జిల్లా ఏఎస్‌డబ్ల్యూ వోలు పాల్గొన్నారు.

**పైడిపాడులో పట్టాదారు పాసుపుస్తకాలు**

జరుగుమల్లి మండలం పైడిపాడులో పట్టాదారు పాసు పుస్తకా ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మంత్రి స్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పబ్లిసిటీ పిచ్చితో నాడు జగన్ పాసు పుస్తకాలపై తమ బొమ్మ వేసుకుని ప్రజాధనం దుర్వినియోగం చేశారు. నేడు రాజముద్రతో రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## సునీల్‌నాయక్ విచారణకు హాజరుకావాల్సిందే

**- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు**



అమరావతి (చైతన్యరథం): ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును గతంలో కస్టడీలో చిత్రహింసలకు గురి చేసిన కేసులో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ విచారణకు హాజరుకావాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నెల 5 నుంచి 9 వరకు దర్యాప్తు అధికారి ముందు హాజరు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ కేసులో సునీల్ నాయక్ ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసు నమోదై న సమయంలో సునీల్ నాయక్ సీఐడీ విభాగాధిపతిగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన బీహార్ ఫైర్ విభాగంలో ఐజీగా విధులు నిర్వర్తిస్తున్నారు.

## రైతాంగానికి శుభవార్త

- 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- దశలవారీగా ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం
- సాగునీటి భద్రతకు భరోసాతో మేలు
- సీఎంకు మంత్రి అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు



అమరావతి(చైతన్యరథం): ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులకు గొప్ప ఊరట కలిగించిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రైతుల సమస్యను పరిష్కరిం చేందుకు ప్రభుత్వం చొరవ చూపడం చారిత్రాత్మక నిర్ణయమ న్నారు. మొత్తం 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను దశలవారీగా మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో ఏపీసీపీడీసీఎల్ పరిధిలో 6,593, ఎస్పీడీసీఎల్ పరిధిలో 11,926, ఈపీడీసీఎల్ పరిధిలో 27,594 కనెక్షన్లు ఉన్నాయని వెల్లడించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూ రుకు తన విజ్ఞప్తికి వెంటనే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కనెక్షన్ల మంజూరు తో రైతులకు సాగునీటి భద్రత లభించి, పంటల దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. గతంలో అనేక కారణాల వల్ల పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఇప్పుడు ప్రభుత్వం ముందుకు తీసుకొ చ్చి పరిష్కరించడం రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం అవసర మైన మౌలిక వసతులు, విద్యుత్ సరఫరా, సాగునీటి వనరులను మెరుగుపరచడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల అభ్యున్నతి కోసం తీసుకునే ప్రతి నిర్ణయం వారి భవిష్యత్తుకు భరోసా కలిగించే విధంగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ముందుకు సాగుతుందని తెలిపారు.

## ఎన్టీఆర్, చంద్రబాబుతోనే రాయలసీమ అభివృద్ధి

- టీడీపీ హయాంలోనే సాగునీటి ప్రాజెక్టులు
- వైసీపీ హయాంలో సర్వనాశనం చేశారు
- గత ప్రభుత్వంలో ఏం చేశారో చెప్పాలి
- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



మదనపల్లె(చైతన్యరథం): ఎన్టీఆర్, చంద్రబాబుతోనే రాయల సీమ అభివృద్ధికి బాటలు వేశారని ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం (డీడీఆర్‌సీ) అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లిలతో కలిసి ఇన్‌చార్జ్ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లి ఏర్పడి న అనంతరం తొలిసారిగా జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమా వేశం నిర్వహించాం. అన్నమయ్య జిల్లాలో పలు సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో ప్రస్తావించా రు. అన్నమయ్య జిల్లాలో రాష్ట్రంలోనే మెరుగ్గా భూగర్భ జలాలు పెరిగాయని.. జిల్లా అధికార యంత్రాంగానికి సీఎం అభినంద నలు తెలిపారు. మిగిలిన జిల్లాలు కూడా అన్నమయ్య జిల్లాను ఒక కేస్ స్టడీగా తీసుకోవాలని చెప్పడం నిజంగా మనందరికీ గర్వకారణం. అదే సమయంలో ఎలక్ట్రిసిటీలో రూ.100 కోట్లు ఆదా చేయడం, జీడీపీలో అన్నమయ్య జిల్లాకు రూ.1100 కోట్లు అదనంగా ఆదాయం పెరగడంపై జిల్లా యంత్రాంగానికి అభి నందనలు తెలిపారు. అధికార యంత్రాంగం కష్టపడి పనిచేస్తే వచ్చే గుర్తింపునకు అన్నమయ్య జిల్లా ఒక ఉదాహరణ అన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి సమపాళ్లల్లో చేస్తుంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తాగునీరు, రోడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నాం. గత ప్రభు త్వంలో నిలిపివేసిన పెండింగ్ పనులను పరిష్కరిస్తున్నాం. రాయలసీమకు ఏం చేశారని నేడు వైసీపీ నేతలు మాట్లాడుతు న్నారు. గత 40 ఏళ్ల చరిత్ర చూస్తే ఎన్టీఆర్, చంద్రబాబుతోనే రాయలసీమ అభివృద్ధి చెందింది. తాగు, సాగునీటి ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్లు మెజారిటీ టీడీపీ హయాంలోనే ప్రారంభించాం. గతంలో అరకొర కొన్ని ప్రాజెక్టులు ప్రారంభించినా కేవలం అవినీతి సొమ్ములు కోసం సీమను నిర్లక్ష్యం చేశారు. గతంలో వైసీపీ నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టులను సైతం నేడు ముందుకు తీసుకు వెళుతున్నాం. కల్తీ లడ్డుతో సహా ఏ అంశంపైన అయినా చర్చకు మేము సిద్ధమని సవాల్ విసిరారు. మంత్రి రాంప్రసా ద్‌రెడ్డి, సహచర ఎమ్మెల్యేలు, అధికారుల సహకారంతో జిల్లాను ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. ఏదైనా పెండింగ్ సమస్యలు ఉంటే సీఎం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరిస్తా మని చెప్పారు.

చైతన్యరథం

# వైసీపీ రౌండ్ టేబుల్ సమావేశం డ్రామా



- రాయలసీమ ద్రోహి ముమ్మాటికి జగనే..
- డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసి రైతులకు నష్టం
- 102 ప్రాజెక్టులను రద్దు చేసి అన్యాయం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ధ్వజం

రాయచోటి (చైతన్యరథం): రాయలసీమ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు దృఢ సంకల్పంతో పని చేస్తున్నారని మంత్రి మండిప ల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకే రాయలసీమ హక్కుల పేరుతో వైసీపీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం కేవలం రాజకీయ డ్రామా మాత్రమేనని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమకు న్యాయం చేయని నాయకులు ఇప్పుడు హక్కుల పేరిట సభలు నిర్వహించడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని వ్యాఖ్యానించారు. జగన్ హయాంలో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 198 సాగునీటి ప్రాజెక్టులకు ప్రీ-క్లోజర్ ఇస్తే.. వాటిలో 102 ప్రాజెక్టులు రాయలసీమలోనే ఉన్నాయని గుర్తుచేశారు. డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసి రైతులకు నష్టం కలిగించారని మండిపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో అనుమతులు లేకుండా ప్రాజె క్టు చేపట్టి ప్రజలను తప్పుదారి పట్టించారని తెలిపారు. 2020 అక్టోబర్ 29న ఎన్‌జీటీ పనులు నిలిపివేయాలని ఆదేశించిందని, అలాగే కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా అనుమతులు లేకుండా పనులు చేయొద్దని స్పష్టం చేశాయని పేర్కొన్నారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చు చేయగా, వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించి శ్రీశైలం లో నీటిని ఆదా చేసి రాయలసీమకు అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రాయలసీమ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు దృఢ సంకల్పం స్పష్టమని తెలిపారు. హంద్రీనీవా సృజల స్రవంతి ద్వారా ప్రతి ఎకరాకు నీరు అందించే దిశగా చర్యలు వేగవంతం చేశామని వివరించారు.

# పాలకొల్లులో రూ.4.29 కోట్లతో అభివృద్ధి పనులు

## మంత్రి నిమ్మల శంకుస్థాపన



పాలకొల్లు(చైతన్యరథం): పట్టణంలో రూ.4.29 కోట్ల అభివృ ద్ధి పనులకు మంత్రి నిమ్మల రామానాయుడు సోమవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని వైకాపా జీర్ణించుకోలేక పోతోంది. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక హింసను ప్రోత్సహిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాహితం కోసం, ప్రశాంత వాతావరణం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే.. వైసీపీ రాక్షసత్వంతో హింసావాదాన్ని రెచ్చగొట్టగొడుతుందని ధ్వజ మెత్తారు. వైసీపీ ఐదేళ్ల నియంతృత్వ, రాక్షస పాలనకు విసుగెత్తి 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీ గుణపాఠం నేర్వ లేదు.

రాబోయే కాలంలో ఆ 11 సీట్లు కనుమరుగయ్యేలా తీర్పు ఇవ్వాల నే ఆలోచనతో ప్రజలు ఉన్నారు. 2029లో అధికారం లోకొస్తే గంగమ్మ జాతరలో పొట్టేళ్లు నరికినట్టు రప్పా రప్పా అంటూ తలలు, కాళ్లు చేతులు, కళ్లు పీకేస్తామంటూ రాక్షసత్వం ప్రదర్శిస్తు న్నారు. మంచిని కాంక్షించే కూటమి ప్రభుత్వం కొనసాగాలో, రాక్షసత్వం ఉన్న వైసీపీ కావాలో ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు. అబద్ధాలు, అసత్యాలతో మభ్యపెట్టి మరోసారి మోసం చేయాలని చూస్తున్న ఆ పార్టీపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు, పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వాన్ని మరో 15 ఏళ్లు కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తెలిపారు.

# సీఎం ఎక్స్ అఫీషియో స్పెషల్ సీఎస్‌గా విజయానంద్

## సచివాలయంలో బాధ్యతల స్వీకరణ



అమరావతి (చైతన్యరథం): సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధా న కార్యదర్శిగా కె.విజయానంద్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 28న సీఎస్‌గా ఆయన పదవీ విరమణ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎక్స్ అఫీ షియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో సోమవారం సచివాలయం మొదటి భవనంలో బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం, టీటీడీ వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్ర మాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారు లు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గల్ఫ్ దేశాల్లో తెలుగువారి భద్రతకు చర్యలు

- ఏపీ ఎన్నార్టీ కో ఆర్డినేటర్లతో సమన్వయం
- క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు
- హెల్ప్‌లైన్ నెంబర్లనూ సంప్రదించవచ్చు
- బెహ్రాయిన్ చిక్కుకున్న ఆరుగురికి వసతి
- సీఎం ఆదేశాలకు అనుగుణంగా మానిటరింగ్
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి(చైతన్యరథం): ఇజ్రాయిల్ - ఇరాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం కారణంగా గల్ఫ్ దేశాలలో నెలకొ న్న పరిస్థితుల నేపథ్యంలో ఆయా దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతు న్నామని రాష్ట్ర ఎన్‌ఆర్ఐ సాధికారిత వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆయా దేశాల్లో ప్రస్తుతం నెల కొన్న యుద్ధ వాతావరణం కారణంగా కొన్ని విమానాశ్రయాలలో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ముఖ్య మంత్రి చంద్రబాబు, సంబంధిత శాఖ మంత్రిగా తాను ఎప్పటి కప్పుడు పరిస్థితి పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ(ఏపీఎన్నార్టీ) ఇబ్బందుల్లో ఉన్న ప్రవాసాంధ్రులకు అవసరమైన సహాయం చేసేందుకు, గల్ఫ్ దేశాలలో ఉన్న ఏపీ ఎన్నార్టీ కోఆర్డినేటర్లను అప్రమత్తం చేసి స్థానికంగా ఉన్న తెలుగు కుటుంబాల సహకారంతో తాత్కాలిక వసతి, భద్రత, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఏపీ ఎన్నార్టీ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని మానిటర్ చేస్తూ కోఆర్డినేటర్లతో సంప్ర దింపులు జరుపుతున్నారని తెలిపారు. స్థానికంగా ఉన్న ఇండియ న్ ఎంబసీ సేవలను, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ వివరాలను కింది ఏపీ ఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్‌లైన్ 0863-2340678, వాట్సాప్: 918500027678 నెంబర్లకు తెలియజేయవచ్చని, ఈమెయిల్: ష్రవశ్రీజూశ్రీఱఅవఘుజూఅటేం.ఙశీఎలకు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారు వెంటనే సంప్రదించి సహాయం పొంద వలసిందిగా విజ్ఞప్తి చేశారు. అమరావతి వేదికగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. గల్ఫ్ దేశాల్లో తెలుగు ప్రజల భద్రతపై ఏపీ ప్రభుత్వం క్లోజ్ మానిటరింగ్ చేస్తోందని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు పరిస్థితులు మానిటరింగ్ చేస్తున్నామని వివరించారు. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ ద్వారా ప్రతి దేశంలో తెలుగు కోఆర్డినేటర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు.

**బెహ్రాయిన్‌లో చిక్కుకున్న ఆరుగురికి వసతి**

24 గంటలు పనిచేసే హెల్ప్‌లైన్ వ్యవస్థ ప్రారంభించామని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్లు: ఏపీ భవన్: 9871999430, ఏపీ ఎన్ఆర్టీ: 0863-2340678లను సంప్రదించాలని సూచించారు. బెహ్రెయిన్ ఎయిర్‌పోర్ట్‌లో చిక్కుక్కున్న ఆరుగురికి వసతి కల్పిం చామని తెలిపారు. దుబాయ్‌లో 10 మంది తెలుగు వారికి తక్షణ సహాయం అందించామని వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ అధికారులు, హోటళ్లు, ఫుడ్ సపోర్ట్ ద్వారా సేఫ్ జోన్లలో ఉంచేలా చర్యలు చేపట్టామని వివరించారు. గల్ఫ్ వెళ్లిన సుమారు లక్ష మంది తెలుగువారి డేటా తమ దగ్గర ఉందని తెలిపారు. మరో ఐదు లక్షల మందికి పైగా తెలుగు వారు గల్ఫ్ దేశాల్లో ఉన్నారని పేర్కొన్నారు.

# టీటీడీ చైర్మన్‌పై డీప్ ఫేక్ కుట్ర

**- వైసీపీ సోషల్ మీడియాపై అనుమానం**

**- మదనపల్లి పీఎస్‌లో కేసు నమోదు**

మదనపల్లి(చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్.నాయుడు లక్ష్యంగా చేసుకుని సాగుతున్న డిజిటల్ కుట్ర సంచలనం సృష్టిస్తోంది. అత్యాధునిక కృత్రిమ మేధస్సు సాంకేతిక తను ఉపయోగించి ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా 'డీప్ ఫేక్' వీడియోలు, ఫొటోలను సృష్టించిన వ్యవహారంపై మదనపల్లి వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. మదనపల్లికి చెందిన జి. రమేష్‌బాబు అనే వ్యక్తి ఈ మేరకు పోలీసులకు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. ఇందులో అనే వివరాలు పేర్కొన్నారు. గుర్తు తెలి యని వ్యక్తులు ఏఐ సాంకేతికతను దుర్వినియోగం చేసి బి.ఆర్. నాయుడు రూపం, స్వరం, వ్యక్తిత్వాన్ని అనుకరించేలా నకిలీ వీడియోలను సృష్టించారు. ఈ అబద్ధపు వీడియోలను సోషల్ మీడియా వేదికల్లో వైరల్ చేస్తూ ఆయనపై పరువు నష్టం కలిగించేలా ఉద్దేశపూర్వక దుష్ప్రచారం చేస్తున్నారు. కోట్ల మంది భక్తుల నమ్మకానికి నిలయమైన టీటీడీ గౌరవాన్ని దెబ్బతీసేందుకు పన్నిన కుట్రగా ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ కుట్ర వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని, ముఖ్యంగా వైసీపీకి చెందిన సోషల్ మీడియా విభాగాల ప్రమేయం ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మదనపల్లి వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బీఎన్ఎస్ సెక్షన్లు 319(1), 335, 353(1), ఐటీ చట్టం సెక్షన్లు 66-సీ, 66-డీ, 67 కింద కేసులు నమోదు చేశారు. ఈ డీప్ ఫేక్ కంటెంట్‌ను సృష్టించిన వారిని గుర్తించేందుకు డిజిటల్ ఆధారా లు, ఐపీ అడ్రసులు, ఫోరెన్సిక్ విశ్లేషకులను ఆశ్రయిం చనున్నారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకునే దిశగా దర్యాప్తు ప్రారంభించారు.

చైతన్యరథం

# మహిళా భద్రత సమాజ భద్రతకు మూలస్తంభం

- సమస్యలను ఎదుర్కొనే ధైర్యం, శక్తి అవసరం
- వారి రక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది
- సమానంగా పెంచితేనే వివక్ష పోతుంది
- ఆస్తిలో సమాన హక్కు కల్పించింది ఎన్టీఆర్
- మహిళా భద్రత వారోత్సవాల్లో హోంమంత్రి అనిత
- విజయవాడలో అవగాహన ర్యాలీ



విజయవాడ (చైతన్యరథం): మహిళా భద్రత వారోత్సవాల సంద ర్భంగా విజయవాడ సత్యనారాయణపురం సిగ్నల్ నుంచి శివాజీ గేటు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, ఐజీ రాజకుమారి, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు, ఎస్పీ సరిత, ఈగల్ ఎస్పీ నగేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో మహిళా భద్రతపై నినా దాలు చేస్తూ అవగాహన కల్పించారు. హోంమంత్రి అనిత 'శక్తి టీమ్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం మహిళా రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఏర్పాటు చేయడం అభి నందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గినట్లు వెల్లడించారు. ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, మహిళ సాధికా రత సాధిస్తే కుటుంబం మొత్తం సాధికారత సాధించినట్లేనని చెప్పారు. మహిళ భద్రత సమాజ భద్రతకు మూలస్తంభమని, మహిళా అభివృద్ధి దేశ అభివృద్ధికి కొలమానమని పేర్కొన్నారు. ఆడ, మగ తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచాలని, ఆడపిల్లలతో పాటు మగపిల్లలను కూడా బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి ఆడపిల్లను తల్లి, సోదరి భావనతో గౌరవిం చాలని, మహిళల పట్ల గౌరవం ఇంటి నుంచే ప్రారంభమ వ్వాలని పేర్కొన్నారు. పిల్లలకు కోట్ల ఆస్తి కంటే సమస్యలను ఎదుర్కొనే ధైర్యం, పరిష్కార శక్తి ఇవ్వడం ముఖ్యమని, తల్లి దండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. ఒక తల్లి ప్రసవ వేదనను మాటల్లో చెప్పలేమని, మహిళల శక్తి అపారమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా పక్షపాతిగా ఉన్నారని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఆస్తుల్లో మహిళలకు సమాన హక్కు కల్పించింది ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన వారిపై 'సెక్సువల్ అఫెండర్ షీట్' ఓపెన్ చేసి, కఠిన నిఘా ఏర్పాటు చేస్తామని హోం మంత్రి స్పష్టం చేశారు. మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# గల్ఫ్ తెలుగువారికి అండగా తెలుగుదేశం

- ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ సహాయక చర్యలు
- నిరంతరం పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమీక్ష
- సీఎం చంద్రబాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు
- పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 24/7 హెల్ప్‌లైన్
- పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



అమరావతి (చైతన్యరథం): గల్ఫ్ దేశాల్లో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో అక్కడ పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ అవసరమై న అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. విదేశాల్లో ఉన్న ప్రతి తెలుగు వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గత నాలుగు రోజులుగా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఎన్ఆర్ ఐ టీడీపీ సెల్ పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ గల్ఫ్ దేశాల కోఆర్డినేటర్లతో ప్రతిరోజూ టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తోందన్నారు.

అత్యవసర సహాయం అవసరమైన ప్రాంతాల్లో వెంటనే స్పందించే లా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అక్కడి ఎన్ఆర్ఐ టీడీపీ సోదరులు సమయానుకూలంగా సహకారం అందిస్తున్నారని, అవసరమైన చోట తాత్కాలిక వసతి, ఆహారం, భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర నివేదికను పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబుకి అందజేస్తు న్నామని తెలిపారు. కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేస్తూ ప్రాణనష్టం జరగకుండా తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పరిస్థితులను పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో కూడా 24/7 హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. సహాయం అవసరమైన వారు హెల్ప్‌లైన్/ వాట్సాప్ నెంబర్ 9550057623, 7997826882ను సంప్రదించి తమ వివరాలు పంపవచ్చని సూచించారు.

# సివిల్స్ అభ్యర్థులకు ఉచితంగా ట్యాబ్‌లు

*పంపిణీ చేసిన మంత్రి డోలా*




అమరావతి(చైతన్యరథం): పేద పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో యూపీఎస్సీ సివిల్స్‌కి ప్రిపేర్ అయ్యే జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులకు మంత్రి ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ స్టడీ సర్కిల్స్‌ని నిర్వీర్యం చేసింది. నేడు స్టడీ సర్కిల్ ద్వారా విజయవాడ, విశాఖ, తిరుపతి కేంద్రాలుగా సివిల్స్‌కి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నాం. రెసిడెన్షియల్ సివిల్స్ శిక్షణకు అర్హత సాధించలేని అభ్యర్థులకు ఉచితంగా ఆన్‌లైన్ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పీ4 ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు.

# తెలుగువారి క్షేమమే మాకు ముఖ్యం

- ఏపీఎన్నార్టీ నిత్యం అందుబాటులో ఉంటుంది
- గల్ఫ్ దేశాల కో ఆర్డినేటర్లతో మంత్రి కొండపల్లి
- జూమ్ కాల్‌లో పాల్గొని పలు సూచనలు




అమరావతి(చైతన్యరథం): గల్ఫ్ దేశాల్లో తెలుగువారి క్షేమమే తమకు ముఖ్యమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇజ్రాయిల్- ఇరాన్ దేశాల యుద్ధ తీవ్రత కారణంగా గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగు వారి రక్షించుకోవడం, వారిని క్షేమంగా చూసుకు నేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఏపీఎన్నార్టీఎస్ పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏపీఎన్నార్టీ కోఆర్డినేటర్లతో ఏపీ ఎన్నార్టీ నిర్వహించిన జూమ్ కాల్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా అక్కడి తెలుగు వారు పడుతున్న ఇబ్బందులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఏయే దేశంలో ఏ విధమైన పరిస్థితులు ఉన్నాయనే దానిపై అక్కడి కోఆర్డినేటర్లు వివరించారు. దుబాయ్, షార్జా, దోహా, జెడ్డా సహా పలు విమానాశ్రయాల్లో ఉన్న ప్రయాణి కులను వారి వారి దేశాలకు తరలించే దిశగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టినట్లు కోఆర్డినేటర్లు తెలిపారు. మీడియాలో వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని, కానీ అటువంటి వార్తలను నమ్మ వద్దని వివరించారు. బహ్రెయిన్‌లో కొంత ఆందోళనకర పరిస్థి తులు ఉన్నాయని, దుబాయ్, కువైట్ సహా ఇతర ప్రాంతాల్లో ఆందోళన కలిగించే వాతావరణం లేదని తెలిపారు. ప్రభుత్వాలు సైరన్‌లు మోగించడం, ఎప్పటికప్పుడు ప్రజలను అలెర్ట్ చేయడం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆహారం, మంచి నీరు, వసతి పరంగా ఏ ఇబ్బంది లేదని వారు తెలిపారు. ఏపీఎన్నార్టీ సహకారంతో తాము బాధితులకు అండగా ఉంటామని, రాష్ట్ర ప్రభుత్వం చేపడు తోన్న చర్యలు చాలా అద్భుతంగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందనీయమని కోఆర్డినేటర్లు పేర్కొన్నారు. అనంతరం మాట్లాడిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ యుద్ధం కారణంగా ప్రభావితం అవుతోన్న కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు, పర్యాటకులు అందరినీ రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీఎన్నార్టీ పూర్తిస్థాయిలో పని చేస్తోందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఏపీఎన్నార్టీ, ఇండియన్ ఎంబసీలో రిజిస్టర్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గగనతలంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో విమానాలు రద్దు అవుతున్నాయని తెలిపా రు. నిరంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీఎన్నార్టీ, ఆర్టీజీఎస్ ద్వారా పరిస్థితిని సమీక్షిస్తున్నారని, వారి ఆదేశాలతో తెలుగు వారి ని రక్షించేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. ఏపీఎన్నార్టీ, టీడీపీ ఎన్నారై సెల్ ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నెంబర్లను వినియోగించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేసారు. కరోనా సమయంలో ఏ విధంగా అయితే సేవలు అందించామో, ఈ సంక్షోభ సమయంలో కూడా ఆపదలో ఉన్న వారికి సహకరించేం దుకు తాము సిద్ధంగా ఉన్నట్లు కోఆర్డినేటర్లు తెలపడం అభినందనీయమన్నారు. ఎవరికి ఏ విధమైన ఆందోళన వద్దని, పరిస్థితులు చక్కబడే వరకు ఓపికగా ఉండాలని కోరారు. క్లిష్ట సమయంలో తెలుగు ప్రజలకు అండగా ఉన్న ప్రతిఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. బాధితులకు అండగా ఉంటున్న ఏపీ ఎన్నార్టీ అధికారులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ఈ జూమ్ కాల్‌లో ఏపీఎన్నార్టీ అధ్యక్షుడు రవి వేమూరి, ఇతర ఎన్నార్టీ అధికారులు పాల్గొన్నారు.



## ముగిసిన శ్రీవారి తెప్పోత్సవాలు

తిరుమల(చైతన్యరథం): తిరుమలలో ఐదు రోజుల పాటు జరిగిన శ్రీవారి వార్షిక తెప్పోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు మలయప్పస్వామి వారు శ్రీదేవి, భూదేవి సమేతంగా తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను శ్రీవారి నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. రాత్రి 7 గంటలకు విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా అలంక రించిన తెప్పపై శ్రీభూ సమేతంగా మలయప్పస్వామి వారు ఆశీనులై పుష్కరిణిలో ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షిం చారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ తెప్పోత్సవంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమరావతిలో వేగంగా నిర్మాణ పనులు



- ఉద్యోగుల కోసం రాజధానిలో 4026 గృహాలు
- మూడు నెలల్లో రోడ్ల పనులు పూర్తిచేసేలా చర్యలు
- పరిపాలనా భవనాలు మూడేళ్లలో అందుబాటులోకి
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- అధికారులతో కలిసి పనుల పరిశీలన

అమరావతి(చైతన్యరథం): రాజధాని ప్రాంతం నేలపాడులో నిర్మాణంలో ఉన్న భవనాలను అధికారులతో కలిసి పురపాలక మంత్రి పొంగూరు నారాయణ సోమవారం పరిశీలించారు. గెజిటె డ్ అధికారుల కోసం నిర్మిస్తున్న టైప్-1, టైప్-2తో పాటు గ్రూప్ - డీ ఉద్యోగుల కోసం నిర్మిస్తున్న క్వార్టర్లను పరిశీలించి పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా తో మాట్లాడారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో తన సొంత స్థలం కూడా కోల్పోయా. 2001లో రాష్ట్రం విడిపోక ముందే విజయవాడ సమీపంలోని ఈడుపుగల్లులో తాను కొనుగో లు చేసిన 60 సెంట్ల స్థలం ఇన్నర్ రింగ్ రోడ్డుకు అలైన్‌మెంట్‌లో ఉందని తెలిపారు. అయితే వైసీపీ నాయకులు నిరాధార ఆరోపణ లతో అలైన్‌మెంట్‌లో అక్రమాలు జరిగాయంటూ తనపై కేసులు పెట్టారని మండిపడ్డారు. ఇటీవల భవనం నిర్మాణం కోసం సీఆర్డీఏ కు దరఖాస్తు చేసినప్పుడు తన స్థలం విషయం బయటపడింద న్నారు. ప్రస్తుతం ఇన్నర్‌రింగ్ రోడ్డుకు సంబంధించి హైకోర్టులో కేసు ఉన్నందున ఎక్కువగా స్పందించనని పేర్కొన్నారు. రాజధా నిలో ఉద్యోగులు, అధికారుల కోసం మొత్తం 4026 ఇళ్లను నిర్మిస్తున్నాం..ఈ ఇళ్ల నిర్మాణాలు చాలా వేగంగా జరుగుతున్నా యి.ప్రస్తుతం భవనాల లోపల అంతర్గత పనులు, మౌలిక వసతు ల పనులు జరుగుతున్నాయి. ఎలక్ట్రికల్, పంబ్లింగ్ పనులు చివరి దశకు చేరుకున్నాయి గత ప్రభుత్వం మూడు ముక్కలాటలో రాజధానిని పక్కనపెట్టేసి రైతులను అనేక ఇబ్బందులకు గురి చేసింది. ఇక్కడ పనులు చేసిన కాంట్రాక్టర్లు తీసుకొచ్చిన మెటీరి యల్ తీసుకెళ్లనివ్వకుండా వారి టెండర్లు కూడా రద్దు చేయకుండా ఇబ్బందులు పెట్టింది. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎలాంటి న్యాయ సమస్యలు రాకుండా అధికారుల కమిటీ వేసి టెండర్లు పిలిచాం. టెండర్లు పూర్తయ్యాక నవంబర్ వరకూ వర్షాలు ఎక్కువగా ఉండటంతో పనులు వేగంగా జరగలేదు. గత మూడు నెలలుగా పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులన్నీ టెండర్ల కాలపరిమితి ప్రకారం పూర్తి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు కూడా వేగంగా జరుగుతున్నాయి. వచ్చే వర్షాకాలం నాటికి అండర్ గ్రౌండ్ పనులు పూర్తి చేస్తాం. మూడేళ్లలో ఖచ్చితంగా రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. రోడ్ల పనులు మూడు నెలల్లో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. కాగా కొన్ని పనుల ఆలస్యంపై షాపూర్‌జీ పల్లోంజీ కనస్ట్రక్షన్ చెందిన వారిపై అసహనం వ్యక్తం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అండతో భూ కబ్జా

- వైసీపీ నేతలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- గత ప్రభుత్వ హయాంలో తప్పుడు పత్రాలతో భూమి కాజేసే యత్నం... న్యాయం చేయాలని వినతి
- వైసీపీ ఎంపీటీసీ అండతో పాఠశాల వద్ద భారీ గేదెల షెడ్డు నిర్మాణం: చర్యలు తీసుకోవాలని అభ్యర్థన
- అర్జీలు స్వీకరించిన గనులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వారి నుంచి గనులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మణిక్యాలరావు అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన అబ్దుల్ హుసేన్ అర్జీలో ఇలా పేర్కొన్నాడు... సర్వే నెంబర్లు 115/6, 181/8, 115/ఎల్లో గల 3.29 ఎకరాల భూమి మా తాతల కాలం నుంచి వారసత్వంగా వచ్చింది. వీటికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన పత్రాలు ఉన్నాయి. అయితే గత ప్రభుత్వంలోని వైసీపీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అండదండలతో కొందరు వ్యక్తులు మా భూమిని ఆక్రమించుకున్నారు. మేము తరతరాలుగా తెలుగుదేశం పార్టీకి మద్దతుదారులుగా ఉంటున్నందున గత ఎమ్మెల్యే మమ్మల్ని పిలిపించి...“మీరు వైసీపీకి మద్దతు ఇస్తేనే భూమి విషయం సెటిల్మెంట్ చేస్తాను అని ఒత్తిడి తెచ్చారు. దానికి అంగీకరించకపోవడంతో ప్రత్యర్థులు (ఇక్బాల్, అబ్బులు, మహ్మద్) మాపై దౌర్జన్యానికి దిగారు. మమ్మల్ని కొట్టడమే కాకుండా మా ఇంటి ఆడవాళ్లపై కూడా అక్రమ కేసులు పెట్టించి వేధించారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన పి.వెంకటేశ్వర్లు అర్జీలో ఏముందంటే... 1986లో అప్పటి ప్రభుత్వం మా గ్రామంలో సర్వే నెం.100/13(పి)లో 4.00 ఎకరాలు, సర్వే నెం. 100/14(పి)లో లో 2.30 ఎకరాల భూమిని డీకేటీ పట్టాల రూపంలో మంజూరు చేసింది. నాటి నుంచీ ఆ భూమిని సాగు చేసుకుంటూ 1(బి) అడంగల్ రికార్డుల్లో పేర్లు నమోదు చేయించుకుని, బ్యాంకు రుణాల ద్వారా పంటలు పండిస్తున్నాము. ప్రభుత్వానికి క్రమం తప్పకుండా పన్నులు కూడా చెల్లిస్తున్నాం. ఆ భూమికి ఆనుకుని ఉన్న కంచనపల్లి గ్రామానికి చెందిన మన్నెముత్తూరు సుబ్బయ్య, ఎం.బలరామయ్య, ఎం.పాపయ్య, ఎం.నాగయ్య అనే వ్యక్తులు గత ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకుల అండతో, అధికారుల సహకారంతో తప్పుడు డి-నమూనా పత్రాలను సృష్టించారు. లేని సర్వే నెంబర్లను (100-ా) సృష్టించి సుమారు 6.00 ఎకరాల భూమిని వారి పేర్లపై మార్చుకుని కబ్జాకు పాల్పడుతున్నారు. తహసీల్దారు విచారణలో కబ్జాదారులు ఎటువంటి ఆధారాలూ చూపలేకపోయినా క్షేత్రస్థాయిలో మమ్మల్ని భూమిలోకి వెళ్లకుండా దౌర్జన్యం చేస్తున్నారు. సర్వే చేయించడానికి చలానా కట్టి అధికారులను తీసుకెళ్లినా వారు అనుచరులతో వచ్చి సర్వేను అడ్డుకుంటున్నారు. ఇవి బీడు భూములని వీఆర్వో గతంలో తప్పుడు నివేదిక ఇచ్చి కబ్జాదారులకు సహకరించారు. కావున వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

మార్కాపురం జిల్లా చంద్రశేఖరాపురం మండలం నల్లమడు గుల గ్రామానికి చెందిన పెద్ద మాల్యాద్రి సమస్య ఇదీ... ‘మా గ్రామంలో సుమారు 200 మంది చిన్నారులు విద్యనభ్యసించే ప్రాథమిక పాఠశాల గోడను ఆనుకుని గుర్రం నాగేశ్వరరావు అనే వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా భారీ పశువుల షెడ్డు నిర్మించాడు. ఇందులో సుమారు 100కు పైగా గేదెలను ఉంచడం వల్ల వెలువడే వ్యర్థాలు, దుర్వాసనతో పాఠశాల పరిసరాలు కలుషితమవుతున్నాయి. తద్వారా చిన్న పిల్లలకు ప్రమాదకరమైన అంటువ్యాధులు సోకే అవకాశం ఉంది. స్థానిక వైసీపీ ఎంపీటీసీ భర్త అండదండలతోనే ఈ షెడ్డు నిర్మించారు. దానిని తొలగించమని అడిగిన మమ్మల్ని నాగేశ్వరరావు... నీ అంతు చూస్తా అంటూ బహిరంగంగా బెదిరించాడు.’ వారిపై చర్యలు తీసుకుని పాఠశాల పక్కన ఉన్న పశువుల షెడ్డును తక్షణం తొలగించాలని అభ్యర్థించాడు.

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన రాజేశ్ మాటల్లో... ‘నేను 2009 నుంచి మెకానిక్, టైర్ షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాను. నాకు పరిచయమున్న యూవై జయరాములు ప్రస్తుతం కడప జిల్లా కొండాపురం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్నారు. ఎమ్మిగనూరులోని ఎంఎస్ నగర్‌కు చెందిన ఆయన పాత స్నేహాన్ని ఆసరా చేసుకుని నన్ను నమ్మించి పలు దఫాలుగా నా వద్ద భారీ మొత్తంలో నగదు తీసుకున్నాడు. 2012 -2014: రూ.50వేలు, 2015-2018: రూ.2,35,540 తీసుకున్నాడు. 2019-2023: రూ.8,74,410 దేవుని కార్యాలు, ప్లాట్ రిజిస్ట్రేషన్లు, ఇతర ఖర్చులకు తీసుకున్నాడు. ప్లాట్ కోసం ఇతర వ్యక్తుల వద్ద అప్పు చేసి రూ.2,50,000 వడ్డీతో కలిపి రూ.2,85,000, 20.04.2022న కార్ యాక్సిడెంట్ నెపంతో మరొకరి వద్ద నేను అప్పు చేసి రూ.లక్ష వడ్డీతో కలిపి రూ.1,84,000 ఇప్పించాను. జయరాములుకి ఇప్పటివరకు ఇచ్చిన మొత్తం నగదు రూ.20,63,932. ఆయన అందులో కేవలం రూ.7,15,000 తిరిగి ఇచ్చాడు. మిగిలిన బాకీ రూ.13,48,932 గురించి అడిగితే కొంతకాలంగా సమాధానం చెప్పకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు.’ సదరు వ్యక్తిపై చర్యలు తీసువాలని కోరాడు.

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామానికి చెందిన మురళి గ్రీవెన్స్‌లో ఇచ్చిన అర్జీలో వివరాలు... నాకు గ్రామంలోని సర్వే నెం. 36/16 పరిధిలో 0.09 సెంట్ల పొలం ఉంది. అందులో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా. సుమారు 300 ఎకరాలకు సాగునీరు అందించే పురాతన కాలువ ఉంది. దక్షిణం నుంచి ఉత్తరానికి, పడమర నుంచి తూర్పునకు ప్రవహించే ఈ కాలువ ద్వారా మూడు తరాలుగా రైతులు పంటలు పండిస్తున్నారు. అయితే ఇటీవల నరసింహారెడ్డి అనే వ్యక్తి ఈ కాలువ పరిసర ప్రాంతాల్లో భూమిని కొనుగోలు చేసిన తర్వాత కాలువను క్రమక్రమంగా పూడ్చివేస్తున్నారు. కాలువను మట్టితో నింపేసి అక్కడ టేకు చెట్లు నాటి నీటి ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకున్నారు. దీనివల్ల దిగువున్న ఉన్న వందలాది ఎకరాల పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. పురాతన గట్టుపై పైపులు వేసి సహజ సిద్ధమైన నీటి ప్రవాహాన్ని దెబ్బతీస్తున్నారు. దీనిపై ప్రశ్నిస్తే నీచంగా మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ అక్రమాలపై సచివాలయ సిబ్బందికి, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు అక్రమార్జన చేస్తున్న వ్యక్తికే వత్తాసు పలుకుతున్నారు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం మండలం అమానిగుడిపాడు గ్రామానికి చెందిన రమాదేవి విజ్ఞాపన ఇదీ... మా తండ్రికి ప్రభుత్వం గతంలో 15 ఎకరాల పొలాన్ని మంజూరు చేసింది. ఆయన మరణానంతరం ఆ భూమిపై వారసురాలిగా తనకు పూర్తి హక్కులు ఉన్నాయి. అయితే వీఆర్వో ఆ భూమిపై తనకు ఎటువంటి హక్కులు లేవని తప్పుడు సమాచారంతో సదరు భూమిని ఎడ్లమూడి వెంకటలక్ష్మమ్మ, వెంకటేశ్వర్లు, చిట్టెల అంకమ్మ, నారపురెడ్డి, పత్తి శ్రీదేవి, నడిపి అల్లూరయ్య, డాగర్లమూడి నూనెమ్మ, శేషయ్య, శివసారి కోటేశ్వరమ్మలకు పంపిణీ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకుని ఆ భూమిపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరింది.

అనంతపురం జిల్లా పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన పెద్ద ఓబులేసు అర్జీలో అంశాలు... మా తాత చిల్లా ముసలప్పకు మా గ్రామంలో సర్వే నెం.405-ాలో 6.93 ఎకరాల భూమి ఉంది. ఆయనకు కుమారులు లేకపోవడంతో కుమార్తెలైన పెద్ద నారాయణమ్మ, చిన్న లక్ష్మమ్మ, బాల లక్ష్మమ్మ, నారాయణమ్మలకు సదరు భూమిపై సమాన హక్కులు ఉన్నాయి. వారు ఈ భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. జంగమరెడ్డి పేటకు చెందిన భూమిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, నిడిగల్లు నూరప్ప, చిల్లా గోపాలు కలిసి గత ప్రభుత్వంలో వైసీపీ నాయకుల అండతో మా భూమిలోకి దౌర్జన్యంగా చొరబడ్డారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం అక్కడ ఎటువంటి దారి లేకపోయినప్పటికీ మా పొలంలో ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్లతో కంకర రాళ్లు, మట్టి తోలారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

చిత్తూరు జిల్లా పలమనేరు మండలం జరవారపల్లి గ్రామానికి చెందిన మునిరత్నం రెడ్డి మాటల్లో... మా తమ గ్రామంలో సర్వే నెం.197లో 4.50 ఎకరాల భూమి ‘వంక పోరంబోకు’గా ఉంది. దానిని ఆనుకుని వంశపారంపర్య భూమి కలదు. సొంత ఖర్చుతో ఈ వంక వద్ద నీటిని నిల్వ చేసేందుకు, పంటల సాగు కోసం రెండు ఆనకట్టలను నిర్మించుకున్నాను. ఈ నీటి వనరు సాగుకు ఎంతో కీలకం. వంక వద్ద ఉన్న వేప చెట్లను ప్రభుత్వ అనుమతి లేకుండా జయరాంరెడ్డి, ప్రమీలమ్మ, అమరనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఆనందరెడ్డి అనే వ్యక్తులు నరికివేశారు. అంతటితో ఆగకుండా ప్రభుత్వం సుమారు రూ.70వేలతో నిర్మించిన ఇంకుడు గుంతలను కూడా వారు పూడ్చివేశారు. ఈ ఇంకుడు గుంతలు కరువు సమయంలోనూ నీటిని నిల్వ చేస్తూ.. జరవారపల్లి, తెల్లగుండ్లపల్లి, వద్దూరు గ్రామాలకు చెందిన పశువుల దాహార్తి తీర్చేవి. అటువంటి ప్రజోపయోగకరమైన కట్టడాలను అక్రమంగా ధ్వంసం చేశారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదు. చర్యలు తీసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరాడు.

కాకినాడ జిల్లా పెనుమర్తి గ్రామానికి త్రిమూర్తుల వెంకట రామారావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి ఈ విధంగా విజ్ఞప్తి చేశాడు. మా గ్రామంలో సర్వే నెం. 58-3-సి (ఖాతా నెం.121)లో మాకు 2.25 ఎకరాల భూమి ఉంది. ప్రభుత్వ రీ-సర్వే ప్రకారం దీనికి ఎల్‌పీ నెం.383 కేటాయించారు. అడంగల్, పహాణి రికార్డుల ప్రకారం ఇది ఇప్పటికీ వ్యవసాయ భూమిగానే ఉంది. అయితే 2024లో కుటుంబ సభ్యులకు పార్టిషన్ డీడ్ రాసే సమయంలో అవగాహన లోపంతో అప్పటి సబ్-రిజిస్ట్రార్ ఒత్తిడి మేరకు ఈ భూమిని గజాల్లో నమోదు చేశారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ రికార్డుల్లో ఈ వ్యవసాయ భూమిని ‘హౌస్ సైట్’గా తప్పుగా చూపిస్తున్నారు. రెవెన్యూ రికార్డులను, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి రిజిస్ట్రేషన్ శాఖ రికార్డుల్లో తమ భూమిని తిరిగి ‘వ్యవసాయ భూమి’గా మార్చాలని కోరాడు.

ఇవేగాక పింఛను, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై పలువురు అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థించారు.

# ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుంది

**● రూ.19 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి అచ్చెన్నాయుడు**



కోటబొమ్మాళి (చైతన్యరథం): ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 22, మంది లబ్ధిదారులకు రూ.19 లక్షల విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వం వైద్య సంఘాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం నుంచి తక్షణ సాయం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పలువురికి ఆర్థిక సహాయం అందించామని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. పేద ప్రజలకు అత్యవసర ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు చేసుకుని ఆర్థిక సాయం పొందవచ్చు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అధిక సంఖ్యలో బాధితులకు సాయం అందించిందని ఇటీ వల కాలంలో దరఖాస్తులు చేసుకున్న వారికి అవసరమైన నిధులు ప్రభుత్వం నుండి విడుదల అయ్యేవిధంగా ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. వివిధ అనారోగ్య కారణంగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆర్థిక సహాయం అందిస్తున్నారని నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో నా వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. త్వరలోనే ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వైద్య భీమాని చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీ- మార్ట్ బాణాసంచా దుకాణం మూసివేతకు ఆదేశం

**● ఏలూరు జిల్లాలో బాణాసంచా విక్రయ కేంద్రాలు, నిల్వ కేంద్రాల భద్రతపై పోలీస్ యాంత్రాంగం నిఘా**



ఏలూరు (చైతన్యరథం): ఏలూరు జిల్లాలో బాణాసంచా విక్రయ కేంద్రాలు, నిల్వ కేంద్రాల భద్రతపై పోలీస్ యంత్రాంగం నిఘా తీవ్రతరం చేసింది. జిల్లా ఎస్పి కొమ్మి ప్రతాప్ శివ కిశోర్ ఆదేశాలతో జాతీయ రహదారి పరిసరాల్లో ఉన్న బాణా సంచా దుకాణాల్లో సోమవారం పోలీసు అధికారులు ముమ్మర తనిఖీచేశారు. ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయరహదారి పక్కన ఉన్న సీ-మార్ట్ బాణాసంచా దుకాణాన్ని గోడౌన్ ను వన్టైన్ సీఐ సత్యనారాయణ, ఫైర్, రెవెన్యూ అధికారుల బృందం తనిఖీ చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా వెంటనే సీ-మార్ట్ మూసివేయాలని సీఐ సత్యనారాయణ ఆదేశించారు. ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని నేషనల్ హైవే పక్కన ఉన్న సి-మార్ట్ ఫైర్ క్రాకర్స్ దుకాణాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. నేషనల్ హైవే వంటి రద్దీ ప్రాంతాల్లో బాణాసంచా దుకాణాలు ఉండటం వల్ల ప్రమాదం జరిగితే దాని తీవ్రత ఎక్కువగా ఉంటుందని భావించిన అధికారులు.. తదుపరి ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చే వరకు దుకాణాన్ని తక్షణమే మూసివేయాలని యజమానిని ఆదేశించారు. నిల్వ ఉంచిన బాణా సంచాకు సంబంధించి అగ్నిమాపక నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. ఎటువంటి అగ్నిప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. హైవే నిబంధనలు, ఎక్స్ ప్లోజివ్ యాక్ట్ ప్రకారం భద్రతా ప్రమాణాలు పూర్తి స్థాయిలో ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే విక్రయాలకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని హైవే పరిసరాల్లోని దుకాణదారులు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాలు వచ్చే వరకు దుకాణాన్ని తెరవ కూడదని, అతిక్రమిస్తే సీజ్ చేయడంతో పాటు లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు.

# చివరి శ్వాస వరకు పోరాడిన ధీశాలి బచ్చుల అర్జునుడు



గన్నవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు 3వ వర్ధంతి సందర్భంగా గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన స్మారక సభలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దొంతు చిన్నా మాట్లాడుతూ... ఆయన రాజకీయ ప్రస్థానాన్ని స్మరించారు. 2014లో కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా, 2017లో ఎమ్మెల్సీగా, 2020లో పార్టీ కేంద్ర కమిటీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధత పార్టీకి ఆదర్శమని తెలిపారు. ప్రతిపక్షంలో పార్టీ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో గన్నవరం నియోజకవర్గంలో పార్టీకి అండగా నిలిచి, కార్యకర్తలకు ధైర్యం నూరిపోసిన నాయకుడు బచ్చుల అర్జునుడేనని పేర్కొన్నారు. 2020 నుండి 2023 వరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీని బలోపేతం చేశారని కొనియాడారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు. యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో, వారికి అవకాశాలు కల్పించడంలో ఆయన చూపిన చొరవ మరువలేనిదని తెలిపారు. ఆయన ఆశయాలను నెరవేర్చడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని సంకల్పించారు.

**కార్యకర్తల సంక్షేమం గురించి మొదట ఆలోచించి అమలు చేసిన పార్టీ టీడీపీ**

# అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోండి

**● అధికారులకు ఎమ్మెల్యే విజయ్‌చంద్ర సూచన**



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మండలం కృష్ణపల్లి పంచాయతీలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కృష్ణపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే విజయ్‌చంద్రను కలిసి భూ ఆక్రమణలు అక్రమ కట్టడాలకు సంబంధించిన వివరాలను ప్రజలు వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర ఆక్రమణలు, అక్రమ కట్టడాల ప్రదేశాలను ప్రజలతో కలిసి పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది, వీఆర్వోతో మాట్లాడి అక్రమాలకు పాల్పడిన వ్యక్తుల వివరాలను, అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారి వివరాలను తెలుసుకోవాలని ఆదేశించారు. చట్టపరంగా వారికి నోటీసులు ఇప్పించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఆ తర్వాత గ్రామస్తులతో చర్చించి ఇంతవరకు ఇంటి స్థలాలను పొందని వారికి న్యాయం జరిగేలా చేస్తామని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర వారికి హామీ ఇచ్చారు.

# రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ రైతుల్లో నమ్మకాన్ని పెంచింది

**●మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో సియ్యారి దొన్ను దొర**



అరకువేలి (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి రైతులు అభద్రతాభావాన్ని పెంచితే చంద్రబాబునాయుడు నమ్మకాన్ని పెంచారని తెలుగుదేశంపార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. అరకు వెళ్లి మండలం సుంకరమట్ట పంచాయతీ పిరిబంధ గ్రామంలో సోమవారం మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా రైతులకు రాజమద్రతో కూడిన పట్టాదారుపాస్ పుస్తకాలను అందించారు. దీనికి ముందు గ్రామంలో పాఠశాల, అంగన్వాడి నిర్మాణానికి సంబంధించి సీసీ రోడ్డు పనులకు సంబంధించి సమస్యలను స్థానిక ప్రజలు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దొన్ను దొర మాట్లాడుతూ... మీ భూమి మీ హక్కు పేరిట రాజముద్రతో రైతు ఫోటోతో పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడంతో తమ భూమి తమకే ఉంటుందని నమ్మకాన్ని చంద్రబాబునాయుడు రైతుల్లో పెంచారన్నారు. ఈ పట్టాతో తన భూమి తనకే చెందుతుందని నమ్మకాన్ని, విశ్వాసాన్ని రైతుల్లో కూటమి ప్రభుత్వం పెంచిందన్నారు. మహిళలను గౌరవించాలన్న ఉద్దేశంతోనే ఏపీఎస్‌ఆర్టీసీలో వారికి ఉచిత బస్సు ప్రయాణాన్ని చంద్రబాబునాయుడు ఏర్పాటు చేశారని అన్నారు. చంద్రబాబు పాలనలో మొదటి ప్రాధాన్యం పివిటిజీలకే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పాలన సాగించిన ప్రతిసారి ఆయన గిరిజనల్లో పివిటిజీలకే తొలి ప్రధాన్యం ఇచ్చారన్నారు. వెనుకబడిన పివిటిజే ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పన, వారి సంక్షేమానికి అత్యధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఎస్టీల నుంచి విభజించి పివిటిజీలుగా గుర్తించింది కూడా చంద్రబాబునాయుడేనన్నారు. పివిటిజీల విద్యాభివృద్ధి గురించి ప్రత్యేకంగా పాఠశాలలో కళాశాలలో చంద్రబాబు నిర్మించారన్నారు. గిరిజనులలో అత్యంత వెనుకబడిన అట్టడుగు వర్గానికి చెందిన పివిటిజీల అభివృద్ధికి చంద్రబాబునాయుడు ఎప్పుడూ కట్టుబడే ఉన్నారన్నారు. మిగిలిన గిరిజనులకు ఇల్లు ఇచ్చినా ఇవ్వకపోయినా పివిటిజీలందరికీ ముందే ఎన్డీఏ ప్రభుత్వం ఇల్లులు మంజూరు చేసిందన్నారు. ఎక్కడ పిపిటిజీలు ఉంటే ఆ గ్రామానికి రోడ్డు వేసి తీరాల్సిందేనని అడవి తల్లి బాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రతి గ్రామానికి రోడ్లు వేస్తున్నట్లు చెప్పారు.

# చంద్రగ్రహణం కారణంగా నేడు శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ఆలయాలు మూసివేత

చంద్రగ్రహణం కారణంగా మంగళవారం జిల్లావ్యాప్తంగా ఆలయాలను మూసివేయనున్నారు. 4న బుధవారం ఆలయాలన్నింటిలో సంప్రదాయబద్ధంగా సంప్రోక్షణ నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించనున్నారు. ఉత్తరాంధ్రలో చినతిరుపతిగా ప్రసిద్ధిగాంచిన తోటపల్లి వేంకటేశ్వర, కోదండరామస్వామి దేవస్థానాలను ఈ నెల 3న మూసివేయనున్నట్లు ఈవో బి.శ్రీనివాస్ తెలిపారు. ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ఉదయం 10 గంటలకు ఉభయ దేవాలయాలను మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. 4న గ్రహణ సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## ప్రజల కష్టార్జితాన్ని దోచుకున్న వ్యక్తి జగన్

**•ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల తీరు మారలేదు**

**•రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే చింతమనేని**



దెందరులూరు (చైతన్యరథం): "మీ కష్టార్జితం, మీ తండ్రులు, తాతలు, అమ్మల కష్టార్జిత భూముల పాస్ పుస్తకాల మీద తన ఫోటోలు ఉండి తీరాలని ఒక నియంత లాగా పాలన చేసిన జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా ఆ నాయకుల తీరు మారలేదు. కూటమి ప్రభుత్వంలో రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తూ వారి ఆత్మ గౌరవాన్ని సగర్వంగా కూటమి ప్రభుత్వం నిలుపుతుంది. సర్వేలో సైతం ఎటువంటి అవకతవకలకు, అస్పష్టతలకు తావులేకుండా పారదర్శకంగా చర్యలు చేపడుతుంది." అని నియోజకవర్గ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదపాడు మండలంలోని సకల కొత్తపల్లి గ్రామంలో జరిగిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ మరియు నూతన స్పౌజ్ మరియు వైద్య పింఛన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో సోమవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం సత్యవోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్... విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు స్వయంగా ఆహార పదార్థాలు వడ్డించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు పెన్నులను పరీక్ష సామాగ్రిని అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ... ఏకాగ్రతతో విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, అదేవిధంగా పూర్తి ఆత్మస్థైర్యంతో పరీక్షలకు హాజరు కావాలని, విద్యతోపాటు ప్రతి వ్యక్తి కూడా అనేక రంగాల ద్వారా సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అటువంటి అంశాలను కూడా విద్యార్థులు అందిపుచ్చుకోవాలని తెలిపారు. అనంతరం స్థానిక పెదపాడు ఎస్సై ఆర్ శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నోట్ పుస్తకాలను సైతం విద్యార్థులకు అందజేశారు. రైతులు తమ భూములకు సంబంధించి ఎటువంటి వివాదాలు లేకుండా కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలు, పొలాల్లో సరిహద్దులు వేయడానికి వారి ఫోటోలు, పేర్లు వేసుకోవడానికి ప్రాధాన్యత ఇచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**• రూ.2.73 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వేగేశన**




బాపట్ల (చైతన్యరథం): బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు43 మంది లబ్ధిదారులకు రూ.2,073,963 విలువైన సీఎఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ఒక వరమని, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. సోమవారం బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 43 మంది అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన రూ. 2,073,963/- విలువ గల చెక్కులను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి లబ్ధిదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితిని మరియు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుపేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఆసుపత్రి ఖర్చుల భారంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ నిధులు మంజూరు చేయడం జరుగుతోంది. బాపట్ల నియోజకవర్గంలో ఏ ఒక్క పేదవాడు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదన్నదే మా సంకల్పం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తాం అని అన్నారు. ముఖ్యమంత్రి నిరంతరం ప్రజల కష్టాలను ఆలకించి, తక్షణమే స్పందిస్తున్నారని, అందుకు ఈ సీఎంరిలీఫ్‌ఫండ్ చెక్కులే నిదర్శనమని పేర్కొన్నారు. ఎటువంటి మధ్యవర్తులు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను, ప్రభుత్వం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ఇఫ్తార్ విందులు శాంతి ప్రతీకలు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు శాంతికి ప్రతీకలని... ఉపవాస దీక్షల్లో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి నిదర్శనమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం కోసం స్థానిక నారాయణ పురంలోని కనిమా మదీనా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి నాయకులతో కలిసి హాజరై ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. రంజాన్ మాసం క్రమశిక్షణ... దాతృత్వం... ఆధ్యాత్మిక చింతనకు ప్రతీకని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభివృద్ధికి, వారి విద్యా ఉద్యోగ అవకాశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మైనారిటీల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రంజాన్ పండుగ ప్రజల మధ్య ప్రేమ... సోదరభావం... ఐక్యతను పెంపొందిస్తుందని ఆకాంక్షించారు. ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఇవ్వడంతో పాటు వారి మతపరమైన ఆచారాలకు గౌరవం ఇస్తూ ప్రార్థన మందిరాల రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధికిసంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనివారి ఆర్థిక సాధికారతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన గుర్తుచేశారు. తన సోదరులైన ముస్లిం మైనారిటీలందరూ ఆరోగ్యం, సుఖశాంతులతో జీవించాలని ఆ అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కాగా నగరంలోని పలు మసీదులు, షాదీ ఖానాల అభివృద్ధికి తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున నిధులు కేటాయించి అభివృద్ధి చేసినట్టు తెలిపారు. నగరంలోని మసీదులు, షాధి ఖానాలకు, ముస్లిం బరియల్సు ఇప్పటికే కమిటీలు నియమించినట్టు తెలిపారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాల్లోనూ ముస్లింలతో కలిసి ముందుకు నడుస్తామని, వారికి అండగా ఉంటామన్నారు. మత సామరస్యాన్ని కాపాడటమే కాకుండా అన్ని విధాలుగా ముస్లిం మైనారిటీలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఎంపీ కేశినేని శివనాథ్‌కు మహా కుంభాభిషేక మహోత్సవ ఆహ్వానం



విజయవాడ (చైతన్యరథం): మహా కుంభాభిషేక మోత్సవం-2026కు ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)కు ఆహ్వాన పత్రిక అందించిన దుర్గగుడి ఈవో శీనా నాయక్, ఆలయ చైర్మన్ బొర్రా రాధకృష్ణ (గాంధీ) అందజేశారు. ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో మార్చి ఆరో తేదీ నుంచి ప్రారంభమయ్యే మహా కుంభాభిషేక మత్సవము-2026కు విచ్చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌ను ఆహ్వానించారు. మార్చి 6వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు మహా కుంభాభిషేక మహోత్సవం జరుగుతుందని వివరించారు. వేద పండితులు ఎంపి కేశినేని శివనాథ్‌కి వేద ఆశీర్వచనం చేయటంతో పాటు అమ్మవారి తీర్ధ ప్రసాదాలు, శేష వస్త్రం అందజేశారు. ఆ తర్వాత కుంభాభిషేక మోత్సవము-2026 ఏర్పాట్ల గురించి ఎంపి కేశినేని శివనాథ్ అడిగి తెలుసుకున్నారు. 12 ఏళ్లకు ఒకసారి దేవస్థానంలో జరిగే మహా కుంభాభిషేక మహోత్సవం ప్రతిష్ఠాత్మకంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ సూచించారు.

## నూతన ప్రధాన కార్యదర్శికి అభినందనలు తెలిపిన టీడీపీ నేత ఆళ్ళ

విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి జి.సాయిప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సోమవారం విజయవాడ ఎం.జి. రోడ్డులోని క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ఆయనను సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కటారి కోటేశ్వరరావు కలిసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయవాడ నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో పలు కీలక పదవులు నిర్వహించిన సాయిప్రసాద్ రాష్ట్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2024 జూన్ నుంచి జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సమర్ధవంతంగా పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దశదిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో సాయిప్రసాద్ 2025 డిసెంబరులో రాష్ట్రంలో సాగునీటి సంఘాలకు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించి రాష్ట్రంలో 6,140 సాగునీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులను, 267 డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లను, 58 ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్లుగా రైతు ప్రతినిధులను నియమించటం ఎంతో గొప్ప విషయమన్నారు.

## వేమూరులో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**• రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**

వేమూరు (చైతన్యరథం): రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు రైతులకు అందించడం సంతోషంగా ఉందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని చుండూరు మండలం, అమృతలూరు మండలం వేమూరు నియోజకవర్గ పరిధిలో రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజముద్రతో జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నక్కా ఆనందబాబు రైతులకు స్వయంగా పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల భూహక్కులను మరింత బలపరిచే ఈ చర్య ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. భూమిపై చట్టబద్ధ హక్కులు స్పష్టంగా ఉండటం ద్వారా రైతుల ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అమర్తలూరు మండలం యలవర్రు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రైతులతో సమావేశమై వారి సమస్యలను ఆత్మీయంగా తెలుసుకున్నారు. అనంతరం పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి వివరించారు. "రైతు భూమికి చట్టబద్ధ రక్షణ కల్పించడం ద్వారా గ్రామీణాభివృద్ధికి బలమైన పునాది వేయడం ప్రభుత్వ లక్ష్యం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చొరవ తీసుకోవాలి

♦ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): నగరంలోని కలెక్టరేట్ కార్యాలయం శంకరన్ హాల్‌లో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జీఎంసీ పరిధిలో కొనసాగుతున్న, పెండింగ్‌లో ఉన్న పలు కీలక అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించి స్పష్టమైన డెడ్‌లైన్లు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆర్‌ఓబి నిర్మాణం, పీవీకే నాయుడు మార్కెట్ పునర్నిర్మాణం, నార్ల ఆడిటోరియం అభివృద్ధి, పార్కుల సంరక్షణ, కృష్ణానగర్ రైతు బజారు, రోడ్డు విస్తరణ పనులు మరియు వీధి కుక్కల సమస్య వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నగరంలో ఎక్కడా నీటి కొరత లేకుండా చిట్టచివరి ప్రాంతానికి కూడా నీరు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టి, నిరంతర నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎక్కడెక్కడ పనులు నిలిచిపోయాయో, వాటికి ఉన్న అవరోధాలపై అధికారులతో చర్చించి వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ప్రధాన పనులైన పీవీకే నాయుడు మార్కెట్, నార్ల ఆడిటోరియం మరియు వీధి కుక్కల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. మార్చి 16వ తేదీ నుంచి నార్ల ఆడిటోరియం పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అలాగే పీవీకే నాయుడు మార్కెట్‌కు సంబంధించి కొత్త డీపీఆర్ సిద్ధం చేసి, మార్చి 9 లేదా 10 తేదీలలో కమిషనర్ మరియు స్టేక్‌హోల్డర్లతో సమావేశమై తుదినిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ముస్లింలు ఖబరస్థాన్ లేక తీవ్ర ఇక్కట్లు ఎదురుకుంటున్నారని, ఖబరస్థాన్ కోసం స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వీధి కుక్కల సమస్య పరిష్కారానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. నగర ప్రజలు ఎప్పటినుంచో ఎదుర్కొంటున్న సమస్యలపై దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామని, త్వరలోనే స్పష్టమైన ఫలితాలు కనిపిస్తాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆశాభావం వ్యక్తం చేశారు.

## అపరాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్



కంకిపాడు (చైతన్యరథం): కంకిపాడు మండలం, కంకిపాడు మార్కెట్ యార్డులో అపరాల (మినుములు,పెసరలు) కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన 18 కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం ఇచ్చిందని శాసనసభ్యులు బోడే ప్రసాద్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో వైసీపీ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించిందన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. అపరాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాము, రైతులు బహిరంగ మార్కెట్లో ఉన్న ధరల వెచ్చేసిన బట్టి మీ పంటను అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వానికి అమ్మాల్సిన రైతులు తప్పనిసరిగా రైతు సేవ కేంద్రాల్లో పంట నమోదు చేసుకొని అమ్ముకోవాలి. పంట కొనుగోలు చేసిన నాలుగు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని తెలిపారు. రైతు సేవ కేంద్రాల సేవలను రైతులు సద్వినియోగపరుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు డేగల ప్రభాకర్ హోలీ శుభాకాంక్షలు

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్ హూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హూలీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అనుసరిస్తున్న ప్రజా పాలనలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఫలాలు అందరి కుటుంబాల్లో సప్తవర్ణ రంగుల శోభను నింపుతాయని అభిప్రాయపడ్డారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమైక్యతను చాటిచెప్పే ఈ పండుగ హూలీ అని అన్నారు.



# అంగన్‌వాడీ సిబ్బందికి న్యాయం చేసింది చంద్రబాబే

♦ గ్రామీణ సమాజ నిర్మాణంలో అంగన్‌వాడీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి : ప్రత్తిపాటిపుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): "అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సంక్షేమంతో పాటు, వారి అభ్యున్నతికి పాటుపడుతున్న ఏకైక నాయకుడు, వారి కష్టం తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమే. ఆరోగ్యకరమైన గ్రామీణ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి అందించిన సహకారం అపారం. గతంలో ఏ ప్రభుత్వానికి, పార్టీకి సాధ్యం కాని విధంగా అంగన్వాడీ సిబ్బంది వేతనాలు రెండు సార్లు పెంచిన ఘనత టీడీపీకే దక్కుతుంది. ఆ ఘనత... సంక్షేమానికి ఏమాత్రం తీసిపోని విధంగా నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం అంగన్వాడీల రెట్టింపు సంక్షేమానికి కృషి చేస్తోంది. ఏళ్లకేళ్లుగా అంగన్వాడీలు ఎదురుచూస్తున్న గ్రాట్యుటీ కలను ఎన్డీయే ప్రభుత్వం నిజం చేసింది. గ్రాట్యుటీ చెల్లింపు కోసం 2025 బడ్జెట్లో రూ. 20 కోట్లు కేటాయించి అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వం అంగన్ వాడీల దశాబ్దాల కలను నిజం చేసింది. అంగన్వాడీ సిబ్బందికి ప్రతినెలా 1న ఠంఛన్ గా జీతాలు చెల్లిస్తోంది కూటమి ప్రభుత్వం. రాష్ట్రంలో 58వేలకు పైగా ఉన్న అంగన్వాడీ సిబ్బంది పనితీరు మెరుగుపరిచేందుకు, వారి శ్రమను సులభతరం చేసేందుకు వారికి రూ. 75 కోట్ల విలువైన 5జీ స్మార్ట్ ఫోన్లు అందించింది. ఈ స్మార్ట్ ఫోన్ల వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్ వాడీ సిబ్బంది అందించే సేవల్లో వేగం.. సమర్థత.. పారదర్శకత పెరిగాయి. అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక నిధుల కేటాయింపురాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లోని మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి సౌకర్యం కోసం ఒక్కో కేంద్రానికి రూ. 86.60 లక్షల వరకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసింది కూటమి ప్రభుత్వమే. వీటితోపాటు అదనంగా ప్రతి కేంద్రంలో టీవీ, ఆర్వో ప్లాంటు, టీవర్లు, ఆయాలకు 15 రోజులు వేసవి సెలవులు, చిన్నారులకు ప్రత్యేక ఆటవస్తువులు, బోధనోపకరణాలు, బోధనా ఛార్టులతో పాటు, నాణ్యతతో కూడిన హైజీనిక్ వంటపాత్రల్ని అంగన్ వాడీ కేంద్రాలకు అందించింది కూటమిప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా 5వేల అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి అంగన్ వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికే దక్కుతుంది. త్వరలోనే 5వేల మంది అంగన్వాడీ సహాయకుల్ని నియమించాలని కూటమిసర్కార్ నిర్ణయించింది. అంతేకాకుండా ఇప్పుడున్న కార్యకర్తల్లో అర్హులైనవారికి టీచర్లుగా పదోన్నతులు కల్పించి, పూర్తిస్థాయి వేతనాలు అందించనుంది. ఈ విధంగా అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లల్లో 9 డిమాండ్లను పరిష్కరించడం ద్వారా, ప్రజాప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థపట్ల తనకున్న చిత్తశుద్ధిని, అభిమానాన్ని చాటుకుంది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# తప్పు చేసిన వారెవరైనా జైలుకుపోవడం ఖాయం

♦ జైల్లో పరిస్థితులు తెలుసుకునేందుకే కొడాలి నాని అంబటిని కలిశారు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): తప్పు చేసిన వారెవరైనా జైలుకుపోవడం ఖాయమని, జైల్లో పరిస్థితులు తెలుసుకునేందుకే కొడాలి నాని అంబటిని కలిశాడని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. వైసీపీ ఇన్‌ఛార్జ్ నుంచి తనను తీసేస్తారనే భయంతోనే బిక్కుబిక్కు మంటూ సొల్లు మాటలు చెబుతూ అవాకులు, చవాకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గుడివాడలో పెద్దఎత్తున జరుగుతున్న అభివృద్ధి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. "వరదలు వచ్చినప్పుడు ఎక్కడికి పోయారు? ఎక్కడికైనా సహాయం అందించావా? జైల్లో గుట్కాలు ఉంటాయా.... సౌకర్యాల సంగతి తెలుసుకునేందుకే అంబటిని కలిశాడు. కొడాలి నానిలో చేసిన తప్పులు, పాపలు బయటకు వస్తాయనే భయం పట్టుకుంది. వందరోజుల టైం కూడా పెట్టుకున్నారు. నానినే కాదు అన్యాయంగా అరెస్ట్ చేసే ఉద్దేశం మా ప్రభుత్వానికి లేదు. తప్పు చేసిన వారు తప్పించుకోలేరు... టీడీపీ కార్యకర్త అయిన చట్టం ముందు సమానమే. సప్త సముద్రాలు దాటి మా సంగతి చూడక్కర్లేదు... గుడివాడ ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్తే చాలు. బాలయ్య బాబు డైలాగ్ చెప్తే ఉపయోగం ఏమిటి. పరామర్శించి అటునుంచి అటే వెళ్ళి పోయాడు. నిజమేంటో ప్రజలకు తెలుసు.... సొల్లు చెప్పుతుంటే ఈ సారి డిపాజిట్లు కూడా రావు. ప్రజలు పూర్తిగా మర్చిపోయిన వ్యక్తి గురించి మాట్లాడడం వ్యర్థం. ప్రతి పక్ష హోదా గురించి తప్పితే.... ప్రజల గురించి వైసీపీ వారికి ఏం పట్టదు. గుడివాడ నియోజకవర్గంలో వరదలు వచ్చినప్పుడు.... ఎక్కడికి పోయారు.... ఒక్కరికైనా సహాయం అందించారా. అధికారంలో ఉన్న లేకున్నా... ప్రజల తరపున పోరాటం చేసేది టీడీపీ మాత్రమే. ఎన్ని అవమానాలు ఎదురైనా... దారుణ పరిస్థితులు తలెత్తిన..... ఒక్క టీడీపీ కార్యకర్త కూడా వెనక్కి తగ్గలేదు. 2019మాదిరి ఇక ప్రజలు మోసపోరు. వైసీపీ అధికారంలో ఉండగా చేసిన వినాశనం. భయానక పరిస్థితులను ప్రజలను ఎప్పటికీ మర్చిపోరు. మేము అధికారంలో ఉన్న నోటికి వచ్చినట్లు మాట్లాడటం లేదు..... సీఎం చంద్రబాబు ఇలాంటివి ప్రోత్సహించరు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంది. ఇప్పుడికైనా పిచ్చి మాటలు మానుకోవాలి.....వచ్చి పోయిన వారి పరిస్థితి ఏం జరిగిందో అందరం చూస్తున్నాం." అని వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు.

# గోకులం షెడ్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం, నవాబుపేట గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం – పల్లె పండుగ 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 5 గోకులం షెడ్డులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ... జగ్గయ్యపేట నియోజకవర్గంలో గ్రామీణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకాశాల పెంపు దిశగా వేగంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికి రోడ్లు, నీరు, వెలుగు, పారిశుద్ధం వంటి సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి నాయకత్వంలో గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పల్లె పండుగ వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, నవాబుపేట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నంబూరి వెంకటేశ్వరరావు, చెరువు ప్రెసిడెంట్ గింజుపల్లి వెంకటయ్య, సొసైటీ ఛైర్మన్ చింతా వెంకటేశ్వరరావు (బుల్లి), విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జామా ఆనందరావు, విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నల్లమోలు శివరామకృష్ణ ప్రసాద్ పెనుగంచిప్రోలు గ్రామ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, అయిలపోగు వెంకటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండ

## శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం, పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల




మార్కాపురం, జిల్లా గిద్దలూరు మార్కెట్ యార్డ్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో, ఏపీ మార్క్ ఫెడ్ నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధరపై శనగలు, కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతులకు న్యాయమైన ధరలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు రైతుల శ్రమను గుర్తించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా శనగలు ఒక క్వింటాలు 5875 రూపాయలుగా నిర్ణయించి ఒకరోజుకి 40 క్వింటాలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ధాన్యం సేకరణ చేసిన 15 రోజుల కే ప్రభుత్వం మద్దతు ధరను వారి ఖాతాలో జమ చేస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో మహాలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ ముత్తుముల సంజీవ్ రెడ్డి, దుత్తా బాల ఈశ్వరయ్య , ముచుగుంట్ల రామ సుబ్బయ్య , మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, రాచర్ల మాజీగ్రౌజ కుప్పా రంగసాయి, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, కొమరోలు మండల పార్టీ అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు మరియు గిద్దలూరు, కొమరోలు, రాచర్ల మండల రైతులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# అధికారం ప్రజా సేవకు పరమావధి కావాలి

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు (చైతన్యరథం): నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని తమ నివాసంలో కావలి, కందుకూరు కోవూరు నియోజకవర్గాలకు చెందిన 10 మంది దివ్యాంగులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. నడవలేక, ఇతరులపై ఆధారపడలేక బతుకు భారమైపోతున్న తరుణంలో తమ మొర ఆలకించి బ్యాటరీ ట్రై సైకిళ్ల అందచేసిన వీపీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులైన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియచేశారు. అధికారం అనేది ప్రజలకు సేవ చేయడానికి దక్కిన ఒక అవకాశమని ప్రతి దివ్యాంగుడు ఆత్మవిశ్వాసంతో బతకాలన్నదే తమ ఆకాంక్ష అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆమె స్పష్టం చేశారు.

# సొంత నిధులతోనైనా సమస్యలు పరిష్కరిస్తా

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి



నెల్లూరు (చైతన్యరథం): జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి ఛాంబర్‌లో ఆమెను కాంపిటేటివ్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులు కలిసి జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాంపిటేటివ్ పరీక్షలకు సన్నద్ధం అవ్వడానికి బుక్స్ లేవని, కూర్చోవడానికి కుర్చీలు లేవని సరైన సదుపాయాలు లేవని చైర్ పర్సన్ కి నిరుద్యోగులు సమస్యలు వివరించారు. తక్షణమే పరిష్కరించే సమస్యలన్నీ త్వరగా పరిష్కరిస్తానని మీ సమస్యల పరిష్కరించే దానికి నా సొంత నిధులతోనైనా పరిష్కారం చేస్తానని నిరుద్యోగులకు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారిహామీ ఇచ్చారు. మొదటిసారి చైర్ పర్సన్ గారిని కలిసి సమస్యలు వివరించుకున్నామని మేడం గారు ఇచ్చిన భరోసా సంతోషాన్ని కలిగించిందని, గ్రంథాలయ అభివృద్ధిలో మా వంతు సహకారం అందిస్తామని తెలియజేశారు

రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ఆధ్వర్యంలో12 గంటలకు 45వ డివిజన్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద 65 లక్షలతో కాలువల పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో44 డివిజన్ యూనిట్ ఇంచార్జ్ వై రమేష్ బాబు, కోఆర్డినేటర్ చరణ్ శానిటేషన్ సిబ్బంది జిలాని మోసెస్, ప్రవల్లిక, మేస్త్రి అశోక్, రాజేష్ కార్మికులు స్థానికులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

మార్కాపురం (చైతన్యరథం): గిద్దలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకి తెలిపారు అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నామని కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.



ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం పైడిపాడు గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదితరులు



# పేదల సేవలో కూటమి ప్రభుత్వం

ఆత్మకూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని చేజర్ల మండలం పెళ్లేరు పంచాయతీ లోని పుల్లనీళ్లపల్లి గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారి ఆదేశాలతో కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ టీడీపీ సీనియర్ నాయకుడు కొమ్మి సిద్దులు నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చేజర్ల టీడీపీ అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్, భారత్ మహాసేన నాయకులు జువ్విగుంట బాబు కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాచర్ల మండలంలో వైసీపీ మటాష్

## ఎమ్మెల్యే ముత్తుముల సమక్షంలో టీడీపీలో 25 కుటుంబాల చేరిక

మార్కాపురం, (చైతన్యరథం): మార్కాపురం జిల్లా రాచర్ల మండలం జెన్నివారి పుల్లల చెరువు గ్రామంలో వైసీపీ భారీ ఎదురు దెబ్బ తగిలింది. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి, పేదలకు అందించే పథకాలకు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గ్రామాలకు చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల తిరుపాల్, రంగస్వామి గుండం దేవస్థానం చైర్మన్ సిద్ధం నరసింహులు, ఆది నారాయణ ఆధ్వర్యంలో సర్పంచ్ షేక్ ఖాసింబీ పలువురు వార్డు సభ్యులు కలిసి మొత్తం 25 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, గ్రామాభివృద్ధే లక్ష్యంగా టీడీపీ పనిచేస్తుందని, పార్టీని బలోపేతం చేయడంలో కొత్తగా చేరిన కుటుంబాలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి,1 వ వార్డు మెంబర్ షేక్ షర్మిల,3వ వార్డు మెంబర్ కర్ణసాని పూర్ణ, 4 వ వార్డు మెంబర్ బోయిల్లా రమాదేవి, షేక్ మౌలాలి, షేక్ ఖాజా మొహిద్దిన్, బిచ్చపోగు బాలరాజు, శ్రీకాంత్,దేవరాజు గట్టు రామక్రిష్ణ, బొర్రా చంటి, లక్ష్మయ్య, జి రామయ్య డి జాను పి మరియన్న కే బాలస్వామి బి.తామస్, సెబాస్టియన్, వై ఆరోగ్య స్వామీ, సంకుల రంగస్వామి ,చెంచు. సవరం శ్రీను, పి అనంతరాజు, ఎం. ప్రసాద్, జి.రాములు, పి.రాజశేఖర్, ఈ. భాస్కర్ తదితరులు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.



# కూటమి ప్రభుత్వ పాలనలో విద్యకు పెద్దపీట

## 1.60 కోట్ల నిధులతో జూనియర్ కళాశాల అదనపు భవన నిర్మాణానికి చేసిన మంత్రి సవిత భూమిపూజ



సోమందేపల్లి (చైతన్యరథం): విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు. సోమందేపల్లి మండలం పాపిరెడ్డి పల్లిలోని కేజీవీబీ కళాశాలలో రూ.1 కోటి 60 లక్షల నిధులత జూనియర్ కళాశాల అదనపు భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కరాటేలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన రాంపురం ఎంజేపీ స్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులను ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులతో సత్కరించారు. అనంతరం హాస్టల్ వంటగది, తాగునీటి ఆర్వో ప్లాంట్లు, స్టాక్ రిజిస్టర్లను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ నిర్వాహకులకు ఆదేశించారు. భోజనంలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. హాస్టళ్లలో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లగా రూ.1.60 కోట్ల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. అదేవిధంగా గోరంట్ల కేజీవీపీ డార్మెటరీ నిర్మాణానికి రూ.1 కోటి 60 లక్షలతో పనులు జరుగుతున్నాయన్నారు.. రొద్దం కేజీవీపీకి రూ.69 లక్షలు, సోమందేపల్లి కేజీవీపీకి రూ.1 కోటి 60 లక్షలు కేటాయించామన్నారు. సోమందేపల్లి మండలంలోని టైప్-4 ల్యాబ్‌లు, గదుల నిర్మాణానికి రూ.65 లక్షలతో పూర్తీ చేశామన్నారు. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా రూ.3 కోట్లతో బీసీ హాస్టళ్ల మరమ్మత్తులు చేపట్టాము. గోరంట్ల ఎస్టీ హాస్టల్‌కు రూ.23 లక్షలు, పెనుకొండ ఎస్టీ హాస్టల్‌కు రూ.26 లక్షలతో మరమ్మతు పనులు పూర్తి చేశాము.డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం 'నాడు-నేడు' పేరుతో దోపిడీ చేసిందని, టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మిగిలిన పనులన్నీ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే ఉన్నం

## పరామర్శించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి అనారోగ్యంతో అనంతపురం సవేరా హాస్పిటల్ ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకుని కళ్యాణదుర్గం శాసనసభ్యుడు అమిలినేని సురేంద్ర బాబు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులు, వైద్యులను ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కళ్యాణదుర్గం టీడీపీ సీనియర్ నాయకులు పెద్దాయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# అంగన్‌వాడీ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

## ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వరరెడ్డి



ఎమ్మిగనూరు, (చైతన్యరథం): పట్టణంలోని ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వరరెడ్డి అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమంపై మీడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా అంగన్వాడీ వేతనాలను రెండు సార్లు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం, రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్వహణ కోసం రూ. 86.68 లక్షలు విడుదల చేసి, ప్రతి కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. ప్రతి నెల 1వ తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకొని జీతాల ఆలస్యానికి శాశ్వత పరిష్కారం చూపిందన్నారు. రాష్ట్రంలోని 58 వేల అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో 5జీ స్మార్ట్‌ఫోన్లు అందజేసి, టీవీలు, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లు, ఇండక్షన్ స్టవ్‌లు వంటి సదుపాయాలు కల్పించిందన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు వేసవికాలంలో 15 రోజుల సెలవులు మంజూరు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో అంగన్వాడీ కేంద్రాల హాజరు శాతం 70 నుండి 96 శాతానికి పెరగడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. అంగన్వాడీల గ్రాట్యూటీ చెల్లింపుల కోసం 2025 రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 20 కోట్లు కేటాయించడం ద్వారా ప్రభుత్వం అంగన్వాడీల పట్ల తన నిబద్ధతను చాటుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, టీడీపీ మండల కమిటీ సభ్యులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలోనే పెండింగ్ బిల్లుల విడుదల

## ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

రాప్తాడు (చైతన్యరథం): జల జీవన్ మిషన్ నిధులతో పిఏబిఆర్ నుంచి అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాలకు తాగునీరు అందించే పనులను వెంటనే ప్రారంభించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆమె అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఈ పనులకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఆత్మకూరు మండలంలో 19 గ్రామాలకు తాగునీరు అందించేందుకు రూ.50.45 కోట్లతో పనులు చేపట్టగా రూ.33 కోట్ల వరకు పనులు పూర్తయ్యాయన్నారు. ఇంకా 400మీటర్ల పైప్ లైన్ పనులు ఇతర పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. అలాగే అనంతపురము రూరల్ మండలంలో రూ.39.71 కోట్లతో, 31 గ్రామాలకు నీరందించేందుకు... తాగునీటి ట్యాంకులు, పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టారన్నారు. ఇందులో రూ.18 కోట్లతో పనులు పూర్తయ్యాయని.. మెయిన్ పైప్ లైన్ పనులు ఆత్మకూరు నుండి అనంతపురం సమీపం వరకు పూర్తి చేసినట్టు అధికారుల వివరించారు. ఇంకా 17వందల మీటర్ల పైప్ లైన్ పనులు, ఇతర పనులు పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఇంత వరకు రెండు పనులకు రూ.51 కోట్లు వరకు బిల్లుల చెల్లించారన్నారు. ఇంకా రూ.39.16 కోట్ల రూపాయలు మంజూరు చేయాల్సి ఉండగా ప్రస్తుతం రూ.22 కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. అయితే ఈ అంశానికి సంబంధించి ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళినట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత వివరించారు. వారు వెంటనే నిధులు మంజూరుకు అంగీకరించారన్నారు. అందుకే కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. త్వరలోనే నిధులు మంజూరు చేస్తారన్నారు. రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు వేగవంతంగా పూర్తి చేయాలని.. ఈ వేసవిలోని నిర్దేశిత గ్రామాలకు తాగునీరు అందేలా చూడాలన్నారు. పెండింగ్ బిల్లులకు సంబంధించిన అన్ని నివేదికలు సిద్ధం చేయాలని కూడా ఆదేశించారు. మరోవైపు పీఏబీఆర్ అధికారులతో కూడా సమీక్ష నిర్వహించారు. రాప్తాడు మండలం, గొల్లపల్లి సమీపంలోని పీఏబీఆర్ కుడి కాలువ, నుంచి మరూరు, ముక్తాపురం వైపు ఉన్న చెరువులకు నీరు అందించే విషయం గురించి చర్చించారు. కుడి కాలువ పరిధిలో ఉన్న ప్రతి చెరువుకు ఈసారి కచ్చితంగా నీరు అందించాలని ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.



# రాజముద్రతోనే సమస్యలకు చరమగీతం

## పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో మాజీమంత్రి పల్లె



పుట్టపర్తి (చైతన్యరథం): ఆస్తి అనేది ప్రజల హక్కు అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు మండలం మైల సముద్రం గ్రామంలో సోమవారం రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన రెవిన్యు సదస్సుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. రెవిన్యూలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎవరి భూములు వారి రికార్డులు భద్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని రెవిన్యూ గ్రామాల్లో రీ సర్వే నిర్వహించి భూ సమస్యలు లేకుండా పరిష్కారానికి చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ మధ్య ఆస్తి తగాదాలే ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులను 2018 లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంత ఎమ్మెల్యేగా తాను శంకుస్థాపన చేస్తే మళ్లీ ఈ ప్రభుత్వంలో వాటిని పూర్తి చేసే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీసుకుంటారని తెలిపారు. ఎమ్మెల్యే సింధూర రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు తహసిల్దార్ రామాంజనేయులు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కిలారి శ్రీనాథ్, టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, సహకార సొసైటీ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి గోపాల్ రెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, డీలర్ నాగేంద్ర, మహిళా నాయకురాలు లావణ్య, లక్ష్మీదేవి రమా తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు... అండగా ఉంటాం

## గల్ఫ్ ప్రవాసాంధ్రులకు ఏపీ ప్రభుత్వం అభయం

### ఏపీఎన్ఆర్‌టీ జూమ్ కాన్ఫరెన్స్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ భరోసా

అమరావతి (చైతన్యరథం): 'పశ్చిమాసియాలో ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న తెలుగు వారిలో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంది... ఎవరూ అధైర్యపడవద్దు' అని రాష్ట్ర ఎన్ఆర్ఐ వ్యవహారాలు, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రులతో ఏపీఎన్ఆర్‌టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌కు మంత్రి హాజరయ్యారు. ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రావి రాధాకృష్ణ కార్యక్రమానికి సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... 'గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలుగువారి కోసం అమరావతిలోని ఏపీఎన్ఆర్‌టీ కార్యాలయంలో 24/7 పని చేసేలా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశాం. దీంతో పాటు న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో కూడా కంట్రోల్ రూమ్ పని చేస్తోంది. గల్ఫ్ దేశాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు



తెలుసుకుంటున్నాం. గల్ఫ్ దేశాల్లోని ఎంబసీ అధికారులు, భారత విదేశాంగ వ్యవహారాల శాఖ (MEA)లతో టచ్‌లో ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాం. ట్రావెల్ ప్లాన్‌లో అక్కడకు వెళ్లినవారికి ఎక్స్‌టెన్షన్ వీసా ఇప్పిస్తున్నాం. అటువంటి వారికి సహకరించేందుకు ఏపీఎన్ఆర్‌టీ కో-ఆర్డినేటర్లు సిద్ధంగా ఉన్నారు. వారిని సంప్రదిస్తే మీకు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందజేస్తారు. ప్రస్తుతం మస్కట్ నుంచి విమానాలు ఉన్నాయి. ఎమిరేట్స్ ఖతార్ నుంచి ఇతిహాద్ సర్వీసులు ప్రారంభమవుతాయని సమాచారం ఉంది. ఖతార్‌లో పరిస్థితి బాగానే ఉంది. బహ్రెయిన్, యూఏఈలతో పోలిస్తే అక్కడ పరిస్థితి మెరుగ్గా ఉంది. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కలసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. మిగిలిన దేశాల్లో ఎయిర్ ట్రావెల్ ఎప్పుడు ప్రారంభమవుతుందో స్పష్టత రాలేదు. ఆయా దేశాల్లో ఉన్న కో-ఆర్డినేటర్ల టీమ్ ఏ ఇబ్బంది ఉన్నా మా దృష్టికి తీసుకురావాలి' అని విజ్ఞప్తి చేశారు.

#### ప్రవాసాంధ్రుల భద్రతపై ప్రత్యేక దృష్టి

ఏపీఎన్ఆర్‌టీ సర్వీసెస్ డైరెక్టర్ అక్కిలి నాగేంద్రబాబు మాట్లాడుతూ... 'గల్ఫ్ దేశాల్లోని ప్రవాసాంధ్రుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించింది. ఏపీఎన్ఆర్‌టీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, చైర్మన్ వేమూరి రవికుమార్ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఏపీఎన్ఆర్‌టీ నుంచి అక్కడి తెలుగు ప్రజల భద్రతపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. ఎటువంటి పరిస్థితులు తలెత్తినా అత్యవసర సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. భారత రాయబార కార్యాలయంతో ఏపీ ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు చేస్తోంది. అక్కడ అందుబాటులో ఉన్న తెలుగు సంఘాలతో కూడా రాజకీయాలకు అతీతంగా చర్చలు జరుపుతూ సహాయ చర్యలు చేపడుతున్నాం. 24/7 హెల్ప్ లైన్ కూడా అందుబాటులో ఉంది. అపోహలు, భయాలు తొలగించే చర్యలు చేపడుతున్నాం. గల్ఫ్‌లోని ఆరు దేశాల్లో తెలుగు ప్రజల భద్రతకు అన్ని చర్యలూ తీసుకుంటున్నాం' అన్నారు.

#### టూరిస్టులకు సాయం అందించండి

బహ్రెయిన్ నుంచి శ్రీనివాస్ మాట్లాడుతూ... నెల్లూరు నుంచి వచ్చిన 15 మంది టూరిస్టులు ఇక్కడ చిక్కుకుపోయారు. మరో 70 మంది వరకు హోటళ్లలో తలదాచుకున్నారు. వారిని భారత్ పంపించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. దీనిపై గల్ఫ్ ప్రెసిడెంట్ రావి రాధాకృష్ణ మాట్లాడుతూ విదేశాంగ శాఖతో ఈ విషయమై సంప్రదింపులు జరుపుతున్నాం, వారిని సౌదీ అరేబియా తరలించి అక్కడి నుంచి రప్పించే అవకాశాలను పరిశీలిస్తున్నాం. ప్రస్తుతానికి ఉన్నచోటే వారంతా సురక్షితంగా ఉండాలి. వారిని అక్కడి నుంచి తరలించే వరకు ఏపీఎన్ఆర్‌టీ కో-ఆర్డినేటర్లు సాయం అందిస్తారని తెలిపారు. అబుదాబి తెలుగు అసోసియేషన్‌కు చెందిన విష్ణు మాట్లాడుతూ... తమ పక్కన ఎయిర్‌బేస్ ఉండటంతో లేబర్ క్యాంపుల్లో ఉన్నవారు భయాందోళన చెందుతున్నారని, వారికి తమ వంతు సహాయం అందిస్తున్నామని చెప్పారు. వైడర్ కాల్ తీసుకుని ధైర్యమివ్వాలని కోరారు. మస్కట్‌కు చెందిన బొల్లిన రామచంద్ర మాట్లాడుతూ... 'ప్రస్తుతం మస్కట్‌లో అంత ఎఫెక్ట్ లేదు. ఎటువంటి సాయం అవసరమైనా సపోర్టు చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం.



దుబాయ్, ఖతార్ నుంచి మా వద్దకు రాగలిగితే పరిస్థితులు కుదుటపడే వరకు వసతి కల్పిస్తాం' అని చెప్పారు.

#### నావల్ బేస్‌పై ఎటాక్ చేశారు

బహ్రెయిన్ తెలుగు కళా సమితికి చెందిన జగదీష్ మాట్లాడుతూ... 'శనివారం నుంచి మా వద్ద బాంబుల మోత మొదలైంది. తొలుత నావల్ బేస్‌ను ఎటాక్ చేశారు. నిన్న రాత్రి మూడు భవనాలను ఎటాక్ చేశారు. నావల్ బేస్‌పై రిపీటెడ్‌గా ఎటాక్స్ జరుగుతుండటంతో పానిక్ సిట్యుయేషన్ ఉంది. ఇండియన్ ఎంబసీ క్లోజ్ వర్క్ చేస్తున్నారు. బహ్రెయిన్ నుంచి ఫ్లయిట్స్ లేవు. అబుదాబి నుంచి మస్కట్ వెళ్లడానికి ట్రాన్స్‌పోర్టు ఉంది. బహ్రెయిన్ నుంచి వెళ్లాలంటే వీసాలు ఇవ్వట్లేదు. విజిట్ వీసాలు

బహ్రెయిన్‌లో పానిక్ సిట్యుయేషన్ ఉంది. ఈ రోజు మరింత క్లిష్టంగా మారిపోయింది. ఇండస్ట్రీ, పెట్రో కెమికల్స్ వంటి వాటిపై దాడులు కొనసాగుతున్నాయి. పోలీసులు సడన్‌గా వచ్చి ఇళ్లు ఖాళీ చేయమంటున్నారని తెలిపారు. దుబాయ్‌కి చెందిన రాజా రవి మాట్లాడుతూ తాము నివసించే ప్రాంతంలో డే టైమ్ బాగానే ఉంటోందని, రాత్రివేళల్లో ఎలర్ట్‌లు వస్తున్నాయని చెప్పారు. కువైట్ నుంచి సుధాకర్ మాట్లాడుతూ... కువైట్‌లో ప్రస్తుతం పర్వాలేదు. ప్రభుత్వం ఎమర్జెన్సీ షెల్టర్లు రెడీ చేస్తోంది. విమానాలను ఎప్పుడు ఆపరేట్ చేస్తారో తెలియట్లేదన్నారు. బహ్రెయిన్‌కు చెందిన గంగాధర్ తన్నేటి మాట్లాడుతూ... ప్రస్తుతానికి నవభారత్




### టూరిస్టుల్లోనే ఎక్కువ ఆందోళన ఉంది



ఏపీఎన్ఆర్‌టీ చైర్మన్ వేమూరి రవికుమార్ మాట్లాడుతూ... 'మాకు వస్తున్న ఫోన్ కాల్స్‌లో గల్ఫ్ దేశాల్లోని రెసిడెంట్లు చేసే ఫోన్ కాల్స్ చాలా తక్కువ. విజిటర్స్ నుంచి ఎక్కువ ఫోన్ కాల్స్ వస్తున్నాయి. వారు ఎక్కువగా ఆందోళన చెందుతున్నారు. ఎవరికైనా ఎమర్జెన్సీ అయితే ప్రస్తుతం మస్కట్ నుంచి ఫ్లైట్లు ఫ్లై అవుతున్నాయి. అక్కడి నుంచి రావచ్చు. మిగిలిన వారు ఉన్నచోటనే సురక్షితంగా ఉండండి. ఏ అవసరమొచ్చినా ఆదుకునేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ఎవరికైనా సమస్య తలెత్తితే ఆయా దేశాల్లోని ఏపీఎన్ఆర్‌టీ కో-ఆర్డినేటర్లకు కాల్ చేస్తే వారు సాయం చేస్తారు. ప్రతి దేశంలో పది మందికి పైగా కో-ఆర్డినేటర్లు ఉన్నారు. ఏపీఎన్ఆర్‌టీ హెల్ప్‌లైన్ 24/7 పని చేస్తుంది. సహాయం కావాల్సిన వారు పేర్లు, ఈ-మెయిల్స్ పంపితే మా వాళ్లు సంప్రదిస్తారు. ఇరాన్‌లో 28 మంది తెలుగువారు ఉన్నారు. వారిని సురక్షితంగా రప్పించేందుకు విదేశాంగ శాఖతో సంప్రదిస్తున్నాం' అని చెప్పారు.

ఎరేంజ్ చేసే అవకాశాన్ని పరిశీలించాల'ని కోరారు. దుబాయ్‌కి చెందిన తులసికుమార్ మాట్లాడుతూ... 'ప్రస్తుతం దుబాయ్ నుంచి ముంబయి, కోచి, ఢిల్లీలకు మూడు ఫ్లయిట్స్ నడుపుతున్నారు. అయితే చార్జీలను విపరీతంగా పెంచేశారు. ట్రాన్సిట్ పీపుల్‌కు యూఎస్ వీసా ఉన్నా సౌదీలో అనుమతించడం లేదు. దీంతో కొంతమంది ఈజిప్టులో ఉండిపోయారు. యూఎస్ నుంచి వస్తున్న కొందరు విద్యార్థులు దుబాయ్‌లో చిక్కుకుపోయారు' అన్నారు. రమణకుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం సౌదీ, ఒమన్‌ల్లో ప్రాబ్లమ్ లేదు. మిగిలిన నాలుగు గల్ఫ్ దేశాల్లో సమస్య ఉందని చెప్పారు. అబుదాబికి చెందిన రమేష్ మాట్లాడుతూ... తెలుగు టీవీల్లో వస్తున్న వార్తలు ఇక్కడి ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇక్కడి కార్మికులతో ఒక సమావేశం ఏర్పాటుచేసి భరోసా ఇవ్వాలని కోరగా... అందుకు ఏర్పాట్లు చేస్తామని గల్ఫ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ హామీ ఇచ్చారు. బహ్రెయిన్‌కు చెందిన రామ్మోహన్ మాట్లాడుతూ... 'బహ్రెయిన్‌లో సిట్యుయేషన్ క్రిటికల్‌గా ఉంది... ఇక్కడ నిర్వాసితులకు షెల్టర్, ఫుడ్ ఎకామిడేట్ ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ప్రస్తుతం ఎయిర్ లిఫ్టింగ్ కష్టం.. చాలా మంది రోడ్లపై, కార్లలో, పార్కుల్లో తలదాచుకుంటున్నారు' అని తెలిపారు.

బహ్రెయిన్‌కు చెందిన శ్రీరామ్ మాట్లాడుతూ... మేం అమెరికన్ బేస్‌కు ఒక కిలోమీటరు దూరంలో ఉన్నాం. తరచూ బాంబుల మోత విన్పిస్తోంది. తమకు ధైర్యాన్ని ఇచ్చినందుకు ఏపీఎన్ఆర్‌టీకి కృతజ్ఞతలు తెలిపారు. రఘు మాట్లాడుతూ... 'ప్రస్తుతం

### సహాయ చర్యలపై గర్వంగా ఉంది

కువైట్‌కు చెందిన సుబ్బారెడ్డి మాట్లాడుతూ... 'కరోనా సమయంలో మమ్మల్ని పూర్తిగా గాలికొదిలేశారు. ప్రస్తుతం ఇక్కడి పరిస్థితులను తెలుసుకొని ముందుగానే సహాయ చర్యలు చేపడుతున్నందుకు ఆనందంగా ఉంది... చంద్రబాబు అభిమానిగా గర్వంగా ఉంది' అన్నారు.

తెలుగు కమ్యూనిటీ తరఫున 250 మందికి షెల్టర్ ఇచ్చాం. డైలీ ఫుడ్, మెడికల్ ఎయిడ్‌తో పాటు కార్మికులకు షెల్టర్ ఇస్తున్నాం. ఏపీఎన్ఆర్‌టీ కో-ఆర్డినేటర్‌తో మాట్లాడి సమన్వయం చేసుకుంటున్నామని చెప్పారు. కువైట్‌కు చెందిన కోడూరి వెంకట్ మాట్లాడుతూ... నిన్న, మొన్నతో పోలిస్తే ఈరోజు పరిస్థితి క్లిష్టంగానే ఉంది. అయితే ఆహారం కొరత వంటి సమస్య మా వద్దకు రాలేదు. ఒకవేళ అలాంటి పరిస్థితులు వస్తే కరోనా సమయంలో మాదిరిగా ఆదుకుంటాం. అన్ని విధాలా సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కువైట్‌కు చెందిన జనసేన నేత కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... తెల్లవారుజాము నుంచి సైరన్ల మోత ఇక్కడి ప్రజలను భయపెడుతోంది. ఐకమత్యంగా కలిసి ముందుకు సాగుదామన్నారు. మరో జనసేన నేత జగదీష్ మాట్లాడుతూ... ప్రస్తుతం దుబాయ్‌లో పరిస్థితి బాగానే ఉంది. అయితే ఏదో జరగబోతోందని ఆందోళన ఉంది. ఏపీఎన్ఆర్‌టీ కో-ఆర్డినేటర్‌తో కలిసి ముందుకు వెళ్తామని చెప్పారు.

జూమ్ కాన్ఫరెన్స్‌లో టీడీపీ ఎన్ఆర్ఐ కో-ఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్, వివిధ దేశాలకు చెందిన కో-ఆర్డినేటర్లు, గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న సుమారు 300 మంది తెలుగు వారు పాల్గొన్నారు.



# ప్రవాసుల తల్లితండ్రులకు చేదోడువాదోడు

## 2012 నుంచి నిరాటంకంగా ఉచిత సేవలు

## 'తామా' ఫ్రీ క్లినిక్ డాక్టర్స్‌కి అభినందన సత్కారం

జాన్స్ క్రీక్, అట్లాంటా, జార్జియా: అట్లాంటా తెలుగు సంఘం (తామా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'తామా' ఫ్రీ క్లినిక్‌లో సహాయం చేస్తున్న డాక్టర్స్‌కి అభినందన సభ ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో తామా ఫ్రీ క్లినిక్ డాక్టర్లు, వాలంటీర్లు, స్థానిక ప్రభుత్వ అధికారులు, తామా కార్యవర్గ, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

జాన్స్ క్రీక్‌లోని సంక్రాంతి రెస్టారెంట్ ఈవెంట్ హాల్ ఈ కార్యక్రమానికి వేదికైంది. తామా బోర్డు చైర్మన్ మధుకర్ యార్లగడ్డ అందరికీ స్వాగతం పలికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తామా ఫ్రీ క్లినిక్ కో-ఆర్డినేటర్ నగేష్ దొడ్డాక, కమ్యూనిటీ సర్వీసెస్ సెక్రటరీ శ్రీనివాస్ రామనాథం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తామా ఫ్రీ క్లినిక్ సేవలను వివరించారు.





అనంతరం ప్రతి ఒక్క డాక్టర్‌ని వేదికపైకి ఆహ్వానించి స్థానిక ప్రభుత్వ అధికారుల చేతులమీదుగా ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు మాట్లాడుతూ...
తామా ఫ్రీ క్లినిక్ సేవలను కొనియాడారు.
తామా 45 సంవత్సరాల సేవలను అభినందించారు.

తెలుగు అసోసియేషన్ ఆఫ్ మెట్రో అట్లాంటా 'తామా' నిర్వహించే సాంస్కృతిక, సాహిత్య, విద్య, సేవా కార్యక్రమాలు ఒక ఎత్తైతే, తామా ఫ్రీ క్లినిక్ మరొక ఎత్తు. జార్జియా డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఉచిత క్లినిక్‌కి డాక్టర్లు, వలంటీర్లు మూలస్తంభాలు అని ఆహ్వానితులు కొనియాడారు.

అట్లాంటా తెలుగు సంఘం 'తామా' ఈ ఉచిత క్లినిక్‌ని 2012లో ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. అంతే కాకుండా ఇప్పటివరకు నిరాటంకంగా కొనసాగించడాన్ని, ప్రత్యేకంగా కోవిడ్ సమయంలో చేసిన సహాయాన్ని అభినందించారు.

ముఖ్యంగా ఇండియా నుంచి తమ పిల్లలను చూద్దామని వచ్చే తల్లితండ్రులకు తామా ఫ్రీ క్లినిక్ ఒక సంజీవని లాంటిదన్నారు. ఇంకా వలంటీర్లు, డాక్టర్లు (ఇంటర్నిస్ట్) కావాలని... తెలిసిన వారు లేదా ఆసక్తి వున్నవారు తామా కార్యవర్గ సభ్యులను (లేదా) బోర్డు సభ్యులను సంప్రదించాలని తామా అధ్యక్షురాలు సునీత పొట్నూరు కోరారు.

స్థానిక ప్రభుత్వ అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అందరూ సందడిగా ఫొటోలు దిగారు. చివరగా వందన సమర్పణతో అట్లాంటా తెలుగు సంఘం 'తామా' ఫ్రీ క్లినిక్ డాక్టర్స్ అప్రిసియేషన్ డిన్నర్ విజయవంతంగా ముగిసింది.








### ఒహాయోలో మార్చి 15న

# అక్షరమాల-2026

ఒహాయో: సెంట్రల్ ఒహాయో తెలుగు సంఘం (టాకో) తెలుగు భాషా పరిరక్షణ, ప్రచారం కోసం ప్రతి ఏటా 'అక్షరమాల' పోటీలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది మార్చి 15వ తేదీ ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. పావెల్ నగరంలోని లిబర్టీ మిడిల్ స్కూల్ వేదికగా ఆ రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు కార్యక్రమం ప్రారంభమవుతుంది. మన సంస్కృతిని, భాషను భావి తరాలకు అందించే ఉద్దేశంతో ఏర్పాటు చేస్తున్న ఈ పోటీల్లో పిల్లల కోసం రాత, మౌఖిక పరీక్షలు (1 PM-3 PM), కథలు చెప్పడం (3:30 PM-5 PM), పద్యాలు వాటి భావాలు చెప్పడం (3:30 PM-5 PM) విభాగాలు ఉన్నాయి. పెద్దల కోసం మధ్యాహ్నం 3.30 నుంచి 5.30 వరకు వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నారు.

ఈ పోటీల్లో పాల్గొనేందుకు ప్రవేశం పూర్తిగా ఉచితం. తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడాలనుకునే తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లను వెంటనే www.tinyurl.com/tacoaksharamala2026 లింక్ ద్వారా రిజిస్టర్ చేయించాలని నిర్వాహకులు కోరుతున్నారు. పోటీలే కాకుండా వలంటీర్లుగా పాల్గొనడం ద్వారా లేదా విరాళాలు ఇవ్వడం ద్వారా కూడా ఈ కార్యక్రమానికి సహకరించవచ్చని టీఏసీఓ ఎడ్యుకేషన్, లిటరరీ కమిటీ సభ్యులు రాజీ నలం, సునీత పాలూరి, సింధు దొనేపూడి తెలిపారు. మరిన్ని వివరాలకు (714) 686-5916 నెంబరును సంప్రదించాలన్నారు.



### హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి

# స్వర్ణోత్సవ ప్రస్థానం

### వేడుకల నిర్వహణ కన్వీనర్‌గా జితేందర్ రెడ్డి, అంబాసిడర్‌గా పద్మశ్రీ ముత్యాల

హ్యూస్టన్: హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి (టీసీఏ) తన 50 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని, ఘనమైన వారసత్వాన్ని జరుపుకోవడానికి సిద్ధమవుతోంది. ఈ చారిత్రక స్వర్ణోత్సవ వేడుకల నిర్వహణకు సమితి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక వేడుకలకు కన్వీనర్‌గా జితేందర్ రెడ్డి వ్యవహరిస్తుండగా... స్వర్ణోత్సవ అంబాసిడర్‌గా పద్మశ్రీ ముత్యాలను సమితి అధికారికంగా ఆహ్వానించింది.

ఈ వేడుకల ప్రాముఖ్యతను వివరిస్తూ సమితి కన్వీనర్ జితేందర్ రెడ్డి అధికారిక ప్రకటన విడుదల చేశారు. టీసీఏ కార్యవర్గ కమిటీ, బోర్డ్ ఆఫ్ ట్రస్టీల పూర్తి మద్దతుతో సంస్థ 50 ఏళ్ల ప్రయాణాన్ని ప్రతిబింబించేలా ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ మైలురాయిని పురస్కరించుకుని జరగబోయే వివిధ కార్యక్రమాలు, విశేషాలను ఎప్పటికప్పుడు వచ్చే అప్‌డేట్స్ కోసం సమితి న్యూస్ లెటర్‌ను అనుసరించాలని జితేందర్ రెడ్డి కోరారు.

టీసీఏ 50 ఏళ్ల వేడుకలకు అంబాసిడర్‌గా ఉండాలని సమితి చేసిన ప్రతిపాదనకు పద్మశ్రీ ముత్యాల సుముఖత వ్యక్తం చేశారు. కమ్యూనిటీ సేవలో ఆమెకు ఉన్న అపారమైన అనుభవం ఈ వేడుకలకు అదనపు బలాన్ని చేకూర్చనుంది. గతంలో ఆమె టీసీఏ 40వ కన్వెన్షన్ కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక, ప్రాంతీయ, జాతీయ స్థాయిల్లో ఆమెకు ఉన్న నాయకత్వ పటిమ, తెలుగు కమ్యూనిటీతో ఉన్న లోతైన అనుబంధం ఈ స్వర్ణోత్సవ వేడుకల సమన్వయానికి ఎంతో కీలకం కానున్నాయి. భారీ స్థాయి కార్యక్రమాల నిర్వహణలో పద్మశ్రీకి ఉన్న నైపుణ్యం, జితేందర్ రెడ్డి సమర్థవంతమైన నాయకత్వం కలిసి టీసీఏ 50 ఏళ్ల చారిత్రక ప్రస్థానాన్ని భావితరాలకు తెలిసేలా తీర్చిదిద్దుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జల్లికట్టులో విషాదం
# ఎద్దు పొడిచి ముగ్గురి మృతి



శివగంగై జిల్లాలో ఏర్పాటు చేసిన జల్లికట్టులో తీవ్ర విషాదం నెలకొంది. సోమవారం జరిగిన ఈ క్రీడలో ఎద్దు పొడవడంతో ముగ్గురు మరణించారు. మరో 50 మందికిపైగా గాయపడ్డారు. స్థానికుల సహాయంతో పోలీసులు వారందరినీ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అందులో 15 మంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. జల్లికట్టు సందర్భంగా సరైన భద్రతా చర్యలు చేపట్టలేదని.. అందువల్లే ఇలా జరిగిందంటూ స్థానికులతో పాటు బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు ఈ ఘటనలో మరణించిన వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యులు ఇప్పటికే ఆసుపత్రికి చేరుకున్నారు.

తమిళనాడులో జల్లికట్టు పోటీలను సంప్రదాయ క్రీడగా ప్రజలు జరుపుకుంటారు. ఈ క్రీడలను చూసేందుకు ఏపీ, తెలంగాణ ప్రజలు భారీగా తమిళనాడు వెళ్తారు. పరుగులు తీస్తున్న పశువులను పట్టుకోవడానికి యువకులు ఉత్సాహంగా పోటీపడి పరుగెడతారు. ఇలాంటి సమయంలో కొన్నిసార్లు ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటాయి.

# జాగిలాలు కాదు జాతిరత్నాలు

## ‘ఆశా’, ‘స్వీటీ’ ‘మాక్స్’లకు ఘనంగా వీడ్కోలు



విమానాశ్రయ జాగిలాలకు వీడ్కోలు

చెన్నై విమానాశ్రయంలో భద్రతా దళాల ఆధ్వర్యంలో 8 ఏళ్లుగా సేవలందించిన మూడు జాగిలాలు సోమవారం రిటైరయ్యాయి. జాగిలాలు ‘ఆశా’, ‘స్వీటీ’ ‘మాక్స్’లకు విమానాశ్రయ సెక్యూరిటీ ఆధ్వర్యంలో పల్లవన్‌అంగల్లోని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. పతకాలు, పుష్పగుచ్ఛాలు, ధ్రువపత్రాలతో సత్కరించారు. సీఐఎస్ఎఫ్ డీఐజీ పొన్ని, విమానాశ్రయ డైరెక్టర్ రాజకిశోర్ తదితరులు పాల్గొన్నారు. ఆశా... 10,216 వస్తువులను గుర్తించడంతో పాటు 1,047 వాహనాలను, 1,248 వీఐపీ వాహనాలను తనిఖీ చేసింది. స్వీటీ... 8,704 వస్తువులను గుర్తించి, 1,880 వాహనాలు, 1,360 వీఐపీ వాహనాలను తనిఖీ చేసింది. మాక్స్... పట్టించుకోకుండా ఉన్న 8,568 వస్తువులు గుర్తించడంతో పాటు 1,264 వాహనాలు, 1,064 వీఐపీ వాహనాలను తనిఖీ చేసింది. వీటితో పాటు బాంబు హెచ్చరికల సమయంలో కీలక పాత్ర పోషించిందని అధికారులు వెల్లడించారు.



# యాంత్రిక ఏనుగు బహుమతి

బాలీవుడ్ నటుడు సోనూసూద్, ఆయన కుమారుడు అయాన్ సూద్ చెన్నై ఆవడిలోని శ్రీ శక్తి వినాయగర్ ఆలయానికి యాంత్రిక ఏనుగును బహుమతిగా ఇచ్చారు. ఆవడి ఓసీఎఫ్ ఫ్యాక్టరీ నిర్వాహకులు అభ్యర్థన మేరకు వారు భారతదేశంలోని పీఎఫ్ సీఐ, పేటా సంస్థలతో కలసి తాజాగా ఈ ఏనుగు బొమ్మను అందజేశారు. ఓసీఎఫ్ రోడ్డులో జరిగిన కార్యక్రమంలో సీజీఎమ్ బీఎస్ రెడ్డి యాంత్రిక ఏనుగును పరిచయం చేశారు. 12 అడుగుల ఎత్తు, 800 కిలోల బరువు వున్న దీని విలువ రూ.6.50 లక్షలు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## మహిళల ప్రవేశంపై
# సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తాం

### టీడీబీ అధ్యక్షుడు కె.జయకుమార్

కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ తీర్పును పున: సమీక్షించాలని పలు రివ్యూపిటిషన్లు దాఖలయ్యాయి. అయితే ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డ్ (టీడీబీ) మాత్రం మొదటి నుంచీ మహిళల ప్రవేశాన్ని (10 నుంచి 50 ఏళ్ల మధ్య ఉన్న మహిళలు) వ్యతిరేకిస్తూ వస్తోంది. పాత సంప్రదాయాన్నే కొనసాగించాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేస్తామని టీడీబీ అధ్యక్షుడు కె.జయకుమార్ వెల్లడించారు. దీనిపై ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. “శబరిమల ఆలయ సంప్రదాయాలు, పరిరక్షణ కోసమే ట్రావెన్‌కోర్ బోర్డు ఏర్పాటైంది. మహిళల ప్రవేశం విషయంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగించాలని బోర్డు సమావేశంలో నిర్ణయించాం. ఇందులో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. ఆలయ సంరక్షణే టీడీబీ లక్ష్యం. అందుకే అఫిడవిట్ దాఖలు చేయాలని టీడీబీ నిర్ణయించింది” అని చెప్పారు. ఈ నెల 14వ తేదీలోగా అఫిడవిట్ దాఖలు చేస్తామన్నారు.



# ‘ధారావి స్లమ్ టూర్’



### కొత్త వృత్తి చేపట్టిన స్థానికులు మురికివాడ సందర్శనకు రూ.1,500 నుంచి రూ.15వేలు వసూలు

ఆసియాలోనే అతి పెద్ద మురికివాడ ‘ధారావి’ని చూడ్డానికి విదేశీ పర్యటకులు ఆసక్తి కనబరుస్తారు. దీనిని అవకాశంగా అక్కడి కొందరు వ్యక్తులు ‘ధారావి స్లమ్ టూర్’ పేరిట కొత్త వృత్తి చేపట్టారు. ఇందులో భాగంగా మురికివాడ సందర్శనకు వచ్చిన విదేశీయుల నుంచి అత్యధికంగా రూ.15వేలు వసూలు చేస్తున్నట్టు జాతీయ మీడియా వెల్లడించింది. సాధారణంగా దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఒక్కో పర్యటకుడి నుంచి 1,500 చొప్పున వసూలు చేస్తున్నట్టు తెలిపింది. అక్కడి పరిస్థితులను వివరించడానికి గైడ్లను సైతం ఏర్పాటుచేస్తున్నారంది. ప్రస్తుతం ధారావిలో మురికివాడల పర్యాటకం అక్కడి ప్రజలకు ఒక కుటీర పరిశ్రమగా మారిందని పేర్కొంది.గతంలో ఇటువంటి పర్యటనలను శిక్షణ పొందిన గైడ్లు నిర్వహించేవారని.. ప్రస్తుతం ధారావిలోని ప్రజలే గైడ్లుగా మారారని జాతీయ మీడియా తెలిపింది. ఈ విషయంపై స్థానికుడు ఓంకార్ ధమాలే మాట్లాడుతూ... మురికివాడలను చూడటానికి రోజూ దేశంలోని వివిధ రాష్ట్రాల సందర్శకులు, విదేశీయులు వస్తారని అన్నాడు. ముఖ్యంగా వారు ధారావిలోని లెదర్ మార్కెట్ వీధి సందర్శనకు ఆసక్తి చూపిస్తారన్నాడు. అందువల్లే తాము తమ పేదరికం నుంచి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నట్టు తెలిపాడు. చదువుకుని ఇంగ్లీష్ వచ్చిన తమ మురికివాడలోని వారు విదేశీయులకు గైడ్లుగా పని చేస్తారన్నాడు. ఒక్కో విదేశీయుడి నుంచి అత్యధికంగా రూ.15 వేలు వసూలు చేస్తామని.. ఆ విధంగా రోజుకు ఐదుగురికి మురికివాడలు చూపించినా రూ.75వేలు సంపాదిస్తామని తెలిపాడు.

# అట్టుడుకుతున్న పశ్చిమాసియా




పశ్చిమాసియా అట్టుడుకుతోంది. అమెరికా, ఇజ్రాయెలు దాడులు, ఇరాన్ ప్రతి దాడులతో కల్లోలిత వాతావరణమే కనిపిస్తోంది. అటునుంచి ఇటు, ఇటునుంచి అటుకి దూసుకొస్తోన్న క్షిపణుల శబ్దాలు, బాంబుల శబ్దాలతో ప్రజలు భీతావహమవు తున్నారు. ముఖ్యంగా.. ఇరాన్ ప్రతీకార దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తాజాగా సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్ కో రిఫైనరీపై డ్రోన్ దాడి జరిగి నట్టు తెలుస్తోంది. రాస్ తనురాలోని ఈ రిఫైనరీపై ఇరాన్ షాహెద్-136 డ్రోన్ దాడి చేసినట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దాడి కారణంగా చమురుశుద్ధి కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఘటన నేపథ్యంలో రిఫైనరీని తాత్కాలికంగా మూసివేసినట్టు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని సమాచారం. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆస్తి, ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. ఇప్పటికే యుద్ధం కారణంగా చమురు ధరలు భగ్గుమన్నాయి. చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిలో నౌకల రవాణాను ఇరాన్ అడ్డుకోవడంతో ధరలు 10 శాతంమేర పెరిగాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ముడి చమురు ధర 80 డాలర్లు దాటింది. ఇప్పుడు తాజా దాడులతో ఈ ధర మరింత పెరిగే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. ఈ దేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై డ్రోన్ దాడి జరగ్గా.. పొగ దట్టంగా అలముకుంది. అంబులెన్సు, అగ్నిమాపక యంత్రాలు అక్కడికి చేరుకున్నట్టు పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. మరోవైపు, ఇరాన్ డ్రోన్ దాడులతో బహ్రెయిన్ రాజధాని మనామాతోపాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలో రెండుడ్రోన్లను ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి. సైప్రస్‌లోని బ్రిటన్ నౌకాదళ స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. దాడిలో స్వల్ప నష్టమే జరిగిందని సైప్రస్ ప్రభుత్వం వెల్లడించింది. ఇక, ఇజ్రాయెల్లో సైరన్ల మోత మోగుతోంది. ఇరాన్‌నుంచి వచ్చే క్షిపణులను తమ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అడ్డుకుంటోందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించాయి.

### ఇరాన్ అణుకేంద్రాల లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు

ఇరాన్‌లోని అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేశాయని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థలోని ఇరాన్ రాయబారి రెజా నజాఫీ ఆరోపించారు. ఇరాన్‌ను నాశనం చేయడానికి చేస్తున్న కుట్రలను ఖండిస్తున్నట్టు తెలిపారు. అయితే ఇరాన్‌లోని అణు కేంద్రాలపై దాడులు జరిగినట్టు ఎటువంటి ఆధారాలు లేవని యూఎన్ అణు నిఘా సంస్థ అధిపతి రాఫెల్ పేర్కొన్నారు. టెహ్రాన్‌లో ఇప్పటి వరకు రేడియేషన్ స్థాయులు సాధారణంకంటే ఎక్కువ ఉన్నట్టు గుర్తించలేదని.. అయినప్పటికీ ఆ ప్రాంతంలో దాడులు కొనసాగుతోన్నందున రేడియేషన్ లీకేజీని తోసిపుచ్చలేమన్నారు. అదే జరిగితే అణు కేంద్రాలకు సమీపంలో ఉన్న ప్రజలను అక్కడి నుంచి ఖాళీ చేయించే అవకాశం ఉందని ఐఏఈఏ చీఫ్ రాఫెల్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఇరాన్‌లో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. అణుకేంద్రాలపై దాడుల గురించి తెలుసుకోవడానికి ఇరాన్ అణు నియంత్రణ అధికారులను సంప్రదించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. వారినుంచి ఎటువంటి స్పందన లేదన్నారు.

### హిజ్బుల్లా కీలకనేత ఖతం


లెబనాన్‌లోని హిజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా జరిపిన వైమానిక దాడుల్లో ఆ సంస్థకు చెందిన కీలక నేత మృతి చెందినట్లు సౌదీ వార్తా సంస్థ అల్-హదత్ పేర్కొంది. దక్షిణ లెబనాన్ హిజ్బుల్లా స్థావరాలపై సోమవారం ఇజ్రాయెల్ రక్షణ దళం వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో లెబనాన్ పార్లమెంట్‌లోని హిజ్బుల్లా బ్లాక్ అధిపతి మహ్మద్ రాడ్ మృతి చెందారు. ఉగ్రసంస్థకు చెందిన మరికొందరు ఉన్నతాధికారులు కూడా తమ దాడుల్లో ప్రాణాలు కోల్పోయినట్టు ఐడీఎఫ్ తెలిపింది. అయితే వారి వివరాలు వెల్లడించలేదు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 31మంది మృతిచెందగా.. 149మంది గాయపడినట్లు లెబనాన్ వెల్లడించింది. హిజ్బుల్లా నేతలు లెబనాన్ రక్షణకంటే ఇరాన్‌కే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారని.. వారి చర్యలకు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఐడీఎఫ్ నార్తర్న్ కమాండ్ చీఫ్ రఫీ హెచ్చరించారు. మరిన్ని దాడులకు ముందు దక్షిణ లెబనాన్‌లోని 50 గ్రామాలను ఖాళీ చేయాల్సిందిగా అక్కడి ప్రజలకు సూచించినట్టు తెలిపారు. ఇలావుంటే, యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతోందంటూ వస్తోన్న వార్తలను ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ఖండించారు. యుద్ధం విషయంలో అమెరికాతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని 'ఎక్స్' వేదికగా స్పష్టంచేశారు. "ఈ దాడులను మేం మొదలు పెట్టలేదు. ట్రంప్ తన తప్పుడు ఆకాంక్షలతో ఈ ప్రాంతాన్ని సంక్షోభంలోకి నెట్టేశారు. ఇజ్రాయెల్ అధికార కాంక్ష కోసం అమెరికా సైనికులను బలి చేస్తున్నారు" అని అలీ లరిజానీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

### అమెజాన్‌కు అంతరాయం అందుకేనా?

యూఏఈ, బహ్రెయిన్‌లో అమెజాన్ క్లౌడ్ యూనిట్ డేటా సెంటర్లలో కనెక్టివిటీ సమస్యలు ఎదురయ్యాయి. పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ డ్రోన్ దాడులవేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అమెజాన్ డేటా సెంటర్లను ఇరాన్ లక్ష్యంగా చేసుకుని ఉండొచ్చని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే ఈ విషయాన్ని అమెజాన్ ధ్రువీకరించలేదు. తొలుత యూఏఈలోని అమెజాన్ వెబ్ సర్వీస్ డేటా సెంటర్‌పై అనుమానాస్పద వస్తువు పడింది. దీంతో మంటలు తలెత్తాయని కంపెనీ వెల్లడించింది.

ఆ మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. క్లౌడ్ సేవలకు కనెక్టివిటీ సమస్య ఎదురైంది. దీంతో కస్టమర్లు అమెజాన్ వెబ్ సర్వీస్‌కు చెందిన ప్రత్యామ్నాయ జోన్లను వినియోగించుకోవాలని కంపెనీ సూచించింది. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపింది. ఇది జరిగిన కొన్ని గంటలకే బహ్రెయిన్‌లోని అమెజాన్ డేటా సెంటర్‌లోనూ కనెక్టివిటీ సమస్యలు తలెత్తాయి. ఇందుకుగల కారణాన్ని కంపెనీ వెల్లడించనప్పటికీ.. సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపింది. ఈ డేటా సెంటర్లపై ఇరాన్ డ్రోన్ దాడుల కారణంగానే ఈ సమస్యలు వచ్చినట్లు పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

## కుప్పకూలిన యూఎస్ ఫైటర్ జెట్



పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల్లో భాగంగా.. మూడోరోజు కువైట్‌లో అమెరికా యుద్ధ విమానం కుప్పకూలిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఇరాన్ మీడియా సంస్థ షేర్ చేసిన వీడియోలో.. కువైట్ గగనతలంలో ఉన్న యుద్ధ విమానం మంటల్లో చిక్కుకొని కింద పడింది. అందు లోని ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారని సమాచారం. ఆ జెట్ అమెరికానుంచి వచ్చిందా..? ఇజ్రాయెల్ పంపిందా..? అనే దానిపై స్పష్టత లేదు. అంతేకాక కొన్ని కథనాలు ఆ ఫైటర్ జెట్‌ను ఎఫ్-15గా పేర్కొనగా.. మరికొన్ని ఎఫ్/ఏ-18 కావొచ్చని చెప్తున్నాయి.ఈరెంటింటినీ తయారుచేసింది అమెరికానే. ఈ ఘటనపై కువైట్ రక్షణశాఖ ప్రకటన చేస్తూ.. పలు యూఎస్ మిలిటరీ విమానాలు కూలిపోయాయని వెల్లడించింది. ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టి,వాటిల్లో ఉన్న సిబ్బందిని రక్షించామని పేర్కొంది. అయితే, ఇరాన్‌పై అమెరికా చేపట్టిన ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీకి మద్దతుగా వెళ్తున్న తమ మూడు ఎఫ్-15 జెట్ విమానాలను పొరపాటున (ఫ్రెండ్లీ ఫైర్) కువైట్ డిఫెన్స్ ఫోర్సెస్ కూల్చివేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఆపరేషన్‌లో తమకు సహకారం అందిస్తున్న కువైట్ దళాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు సెంట్రల్ కమాండ్ పేర్కొంది.

## చమురు ట్యాంకర్‌పై డ్రోన్ బోట్‌తో దాడి



గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఓ చమురు ట్యాంకర్పై దాడి జరిగింది. డ్రోన్ బోట్‌తో దాడికి పాల్పడినట్టు ఒమన్ అధికారిక మీడియా వెల్లడించింది. ఈ ఘటనలో నౌకలోని సిబ్బందిలో ఒకరు(భారతీయుడు) మృతి చెందారు. దాడికి గురైన నౌకను ఎంకేడీ వ్యోమాగా గుర్తించారు. దీనిపై మార్షల్ ఐలాండ్స్ జెండా ఉంది. ఒమన్ తీరానికి 52 నాటికల్ మైళ్ల దూరంలో ఈ నౌకపై దాడిజరిగిందని ఒమన్ మీడియా వెల్లడించింది. ఈ ఘటన కారణంగా నౌకలో భారీ పేలుడు సంభవించింది. ప్రధాన ఇంజిన్ రూంలో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో ఒకరు ప్రాణాలు కోల్పోయినట్టు ఒమన్ తెలిపింది. దాడి సమయంలో నౌకలో 59,463 మెట్రిక్ టన్నుల చమురు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే, ఈ దాడి ఎవరు చేశారన్న దానిపై స్పష్టత లేదు. పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులవేళ ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. నౌకలోని మిగతా 21మంది సిబ్బందిని రక్షించి మరో కమర్షియల్ ఓడలోకి తరలించారు. వీరిలో 16మంది భారతీయులు, నలుగురు బంగ్లాదేశీలు, ఒక ఉక్రెయిన్ జాతీయుడు ఉన్నారు. దాడి నేపథ్యంలో గల్ఫ్ ఆఫ్ ఒమన్ మీదుగా ప్రయాణించే నౌకలకు ఒమన్ మారిటైమ్ సెక్యూరిటీ సెంటర్ అలర్ట్ జారీ చేసింది.

## మరో 4,5 వారాలు యుద్ధం

**- ఆమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో యుద్ధం మరికొన్ని వారాలపాటు సాగే అవకాశం ఉందని పేర్కొన్నారు. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'పూర్తిస్థాయిలో కొనసాగుతోందని వెల్లడించారు. ఈసందర్భంగా తనపైగతంలో జరిగినహత్యాయత్నాల ఘటనలను అధ్యక్షుడు ప్రస్తావించారు. "ఖమేనీ ప్రోద్బలంతో నాపై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. కానీ, నేను మొదటి ప్రయత్నంలోనే అతడి కథ కంచికి చేర్చా.నన్నుపట్టుకోకముందే నేనే అతడిని పట్టుకొన్నా. ఇరాన్‌పై ఆపరేషన్ క్లిష్టమైనదే.. కానీ విస్తృతస్థాయిలో దాడులు జరుపుతున్నాం. అవసరమైతే ఈ ఆపరేషన్ నాలుగునుంచి ఐదు వారాలు కొన సాగొచ్చు.యుద్ధతీవ్రతను ఇదేవిధంగా కొనసాగించడం ఇజ్రాయెల్, అమెరికాకు కష్టమేమీ కాదు. మరోవైపు, చర్చల కోసం మా దౌత్యమార్గాలు ఇప్పటికీ తెరిచే ఉన్నాయి. అయితే, చర్చలు జరుగుతాయో, లేదో



చెప్పలేం" అని ట్రంప్ వెల్లడించారు.

### ఎంతమంది సైనికులు మరణించినా..

ఈ ఆపరేషన్లో ఇప్పటివరకు అమెరికాకు చెందిన ముగ్గురు సైనికులు మరణించినట్టు యూఎస్ సెంట్రల్ కమాండ్ ధ్రువీకరించింది. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. తమ సైనికుల మృతికి ప్రతీకారం తీర్చుకుంటామన్నారు. అయితే, యుద్ధం ముగిసేలోపు మరింత ఎక్కువమంది అమెరికా సైనికులు మృతిచెందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ దాడులవల్ల ఇరాన్‌లో దాదాపు 200 మంది మరణించినట్టు తెలుస్తోంది. ఖమేనీతోపాటు పలువురు సీనియర్ మిలిటరీ కమాండర్లు, రాజకీయ ప్రముఖులు కూడా మృతి చెందినట్లు సమాచారం.

### ఆయుధాలు వీడితే..: ట్రంప్ ఆఫర్

ఇదిలాఉండగా.. ఇరాన్ ఐఆర్ జీసీ, మిలిటరీ దళాలు ఆయుధాలు వీడితే వారికి రక్షణ కల్పిస్తామని ట్రంప్ వెల్లడించారు. లేదంటే వారికి చావు తప్పదని హెచ్చరించారు. తన ఆఫర్ను వాడుకొని ఇరాన్ ప్రజలు స్వేచ్ఛ పొందాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత క్లిష్టమైన, భయంకరమైన మిలిటరీదాడులను చూస్తున్నామని అమెరికాఅధ్యక్షుడు తెలిపారు. ఇరాన్ దీర్ఘశ్రేణి అణ్వాయుధాలను కలిగి ఉండటం.. అమెరికా భద్రతకు పెనుముప్పు అని పేర్కొన్నారు. దాన్ని అడ్డుకోవడమే కోసమే తాము ఈ దాడులు చేపట్టామన్నారు. తమ లక్ష్యాలన్నీ నెరవేరే వరకు ఈ ఆపరేషన్ కొనసాగుతుందని పునరుద్ఘాటించారు.

# విండీస్‌పై విజయం..
# ‘ఇంపాక్ట్ ప్లేయర్’ ఎవరంటే?





టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్ 8లో ఆదివారం విండీస్‌పై టీమిండియా 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధిం చింది. దీంతో సెమీస్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ సంజు శాంసన్(97) అద్భుత నాక్ ఆడి జట్టు గెలుపు లో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’ అవార్డు దక్కింది. అయితే ప్రతి మ్యాచ్ తర్వాత టీమ్ మేనేజ్‌మెంట్ ‘ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’ మెడల్ ఇస్తుందనే విషయం తెలిసిందే. విండీస్‌పై గెలుపు తర్వాత ఈ మెడల్ బుమ్రాకు అందింది. విండీస్‌పై బుమ్రా ఒకే ఓవర్లో రెండు వికెట్లను పడగొట్టిన విషయం తెలిసిందే. డేంజరస్ బ్యాటర్లు షిమ్రోన్ హెట్‌మయెర్, రోస్టన్ ఛేజ్ వికెట్లను బుమ్రా తీసుకున్నాడు. దీంతో వెస్టిండీస్ దూకుడును భారత్ కట్టడి చేయగలిగింది. అంతకుముందు తన సతీమణి, క్రికెట్ కామెం టేటర్ సంజనా గణేశన్‌తో బుమ్రా చిట్‌చాట్ చేశాడు. ఈ సందర్భంగా ఆఖర్లో మరింత దూకుడు ప్రదర్శించిన శివం దూబే, సంజు శాంసన్‌లపై ప్రశంసల వర్షం కురిపించాడు. ‘గత నెల ముందు వరకు సంజు శాంసన్ తన కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొన్నాడు. అయినా సరే ఓపికగా అవకాశం కోసం ఎదురుచూశాడు. ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని అద్భుతంగా సద్వినియోగం చేసుకున్నాడు. తన కర్తవ్యం ఏంటో అతడికి తెలుసు. సంజు సక్సెస్ కావడం సంతోషంగా అనిపించింది. ముమ్ముందు ఇదే దూకుడుతో ఆడాలని కోరుకుంటున్నా. మరోవైపు శివం దూబే.. ఆఖర్లో అతడు కొట్టిన రెండు బౌండరీల వల్ల ఒత్తిడి అంతా పోయింది. క్రికెట్ గురించి బాగా తెలిసిన వారికి మాత్రమే ఆ రెండు ఫోర్ల విలువ అర్థమై ఉంటుంది. ఎందుకంటే చివరి ఓవర్లో ఒక్కోసారి ఎనిమిది లేదా తొమ్మిది పరుగులు చేయడమే చాలా క్లిష్టంగా మారతుంది. లక్ష్య ఛేదనలో ముందు ఓవర్లోనే వీలైనన్ని ఎక్కువ పరుగులు రాబట్టాలి’ అని బుమ్రా చెప్పుకొచ్చాడు.

## ఫామ్‌లో లేడని తప్పించొద్దు: అనిల్ కుంబ్లే





టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్ 8లో వెస్టిండీస్‌తో జరిగిన కీలక పోరులో టీమిండియా ఘన విజయం సాధించింది. దీంతో సెమీస్‌కు అర్హత సాధించింది. అయితే ప్రస్తుతం ఆందోళన అంతా స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ గురించే! టోర్నీ ఆరంభం నుంచి ఆశించిన స్థాయిలో ప్రదర్శన కనబర్చడం లేదు. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ మినహా మిగతా అన్ని మ్యాచుల్లోనూ విఫలమయ్యాడు. గ్రూప్ స్టేజిలో ఆడిన మూడు మ్యాచుల్లోనూ వరుసగా మూడు సార్లు డకౌట్ అయ్యాడు. టీమిండియా మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా ఇంగ్లండ్‌తో సెమీస్ ఆడనుంది. అయితే అభిషేక్ ఫామ్‌పై మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే కీలక వ్యాఖ్యలు చేశాడు. ‘అభిషేక్ శర్మ ఆత్మవిశ్వాసంతో కనిపించడం లేదు. వెస్టిండీస్‌తో మ్యాచ్ గెలిచాం. సెమీ ఫైనల్‌లో ఇంగ్లండ్‌తో పోరు ఆసక్తికరంగా ఉండనుంది. వారి జట్టులో విల్ జాక్స్ ఉన్నాడు. అతడు పవర్ ప్లేలో బౌలింగ్ చేస్తున్నాడు. అతడి బౌలింగ్‌లో ఆడటం కాస్త కష్టమే. అయితే అభిషేక్ ఫామ్‌లో లేనప్పటికీ జట్టు నుంచి తప్పించొద్దు’ అని అనిల్ కుంబ్లే సూచించాడు.

**అభి రాణించాలి: డుప్లెసిస్**

అభిషేక్ శర్మ ఫామ్‌పై సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ డుప్లెసిస్ కూడా స్పందించాడు. ‘ఇక్కడ మంచి విషయం ఏంటంటే.. ప్రస్తుతం వారు గెలిచారు. జట్టు విజయాలు సాధిస్తున్నప్పుడు.. ఫామ్‌లో లేని వ్యక్తి కూడా టీమ్‌తోనే ఉంటాడు. కానీ పరాజయం పాలైనప్పుడే అందరూ విమర్శిస్తారు. ఆ వ్యక్తి బాధ్యతను తీసుకోవాల్సి వస్తుంది. అయితే అభిషేక్ శర్మ సెమీ ఫైనల్స్‌లో ఫామ్ అందుకుని మంచి ఇన్నింగ్స్ ఆడుతాడని ఆశిస్తున్నాను’ అని దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ అన్నాడు.

## భారత పర్యటనకు అఫ్గానిస్తాన్ జట్టు

### - జూన్ 6 నుంచి టెస్ట్ మ్యాచ్, వన్డేలు

అఫ్గానిస్తాన్ క్రికెట్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. జూన్ 2026లో టీమిండియాతో పలు మ్యాచ్‌ల్లో తలపడనుంది. ఈ విషయాన్ని సోమవారం బీసీసీఐ ఎక్స్ వేదికగా ధ్రువీకరించింది. ఇందులో భాగంగా ఓ టెస్ట్, మూడు వన్డేలు భారత్‌తో అఫ్గానిస్తాన్ ఆడనున్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించి షెడ్యూల్‌ను బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. ఏకైక టెస్ట్ మ్యాచ్ జూన్ 6 నుంచి 10 వరకు న్యూ చండీగడ్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా జరగనుంది. అయితే ఈ మ్యాచ్ ఇదే మైదానంలో జరగనున్న తొలి అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్ కానుంది. జూన్ 14, 17, 20 తేదీల్లో వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి. టీమిండియా, అఫ్గానిస్తాన్ ఇప్పటి వరకు కేవలం ఒక టెస్ట్ మ్యాచ్‌లో మాత్రమే తలపడ్డాయి. ఆ మ్యాచ్ 2018లో జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు సుదీర్ఘ ఫార్మాట్లో ఈ ఇరుదేశాల క్రికెట్ జట్లు ముఖాముఖి తలపడలేదు. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఇరు జట్లు అంతర్జాతీయ మ్యాచ్‌లో తలపడనున్నాయి.

**షెడ్యూల్ ఇదే..**

***టెస్ట్ మ్యాచ్: జూన్ 6-10(న్యూ చండీగడ్)***
***తొలి వన్డే: జూన్ 14 (ధర్మశాల)***
***రెండో వన్డే: జూన్ 17(లఖ్‌నవూ)***
***మూడో వన్డే: జూన్ 20(చెన్నై)***




## అతడి హార్డ్ వర్క్ వల్లే సాధ్యమైంది

**సంజుపై సూర్య ప్రశంసలు**



టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్ 8లో భాగంగా కోల్‌కతా లోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో సెమీస్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ సంజు శాంసన్(97లి) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. సంజు గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ‘మేం ఆడిన విధానంతో మాకు చాలా ఆనందంగా ఉంది. చావో రేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో టీమిండియా ప్లేయర్లంతా అద్భుతంగా ఆడారు. ముఖ్యంగా సంజు శాంసన్ గురించి చెప్పాలి. ఓపికగా ఎదురు చూసిన మంచి మనుషులకు ఎప్పటికైనా మంచే జరుగుతుంది. సంజు విషయంలో అదే జరిగింది. ఇదంతా అతడి హార్డ్ వర్క్ వల్లే సాధ్యమైంది. అతడు ఆడిన విధానం జట్టుకు విజయాన్ని అందించింది. మరోవైపు మా బౌలర్లు ప్రణాళిక ప్రకారమే బంతులు సంధించారు. అలాగే బ్యాటర్లు కూడా బాగా ఆడారు. భాగస్వామ్యాలే కీలకం అయ్యాయి. క్రికెట్‌లో ఒత్తిడి సాధారణం. కానీ అలాంటి పరిస్థితుల్లోనూ ధైర్యంగా బ్యాటర్లు పరుగులు తీయాలి. ఒత్తిడి లేకుండా ఆనందమే లేదు’ అని సూర్య పేర్కొన్నాడు.




## సిక్సుల రికార్డ్ బ్రేక్ చేసిన వెస్టిండీస్ బ్యాటర్

టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8లో భాగంగా ఆదివారం భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ ఓటమి పాలైంది. దీంతో టీమిండియా సెమీస్‌కు చేరగా విండీస్ జట్టు ఇంటిబాట పట్టింది. అయితే ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ ఓడినా ఆ జట్టు తరపున అత్యుత్తమ బ్యాటర్‌గా నిలుస్తున్న షిమ్రోన్ హెట్‌మయెర్ ఓ ఘనత సాధించాడు. పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ రికార్డును అధిగమించాడు. ఆదివారం ఈడెన్ గార్డెన్స్‌లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హెట్‌మయెర్ 12 బంతుల్లో 27 పరుగులు చేశాడు. ఇందులో ఒక ఫోర్, రెండు సిక్స్‌లు ఉన్నాయి. ఈ క్రమంలోనే హిట్‌మయెర్ ఒకే ఎడిషన్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన ఆటగాడిగా కొత్త రికార్డు నెలకొల్పాడు. వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో భారీ సిక్స్ కొట్టి ఫర్హాన్(18)ను దాటేశాడు. ప్రస్తుతం హిట్‌మయెర్ ఖాతాలో 19 సిక్స్‌లు ఉన్నాయి. అంతకుముందు ఇదే ఎడిషన్(2026)లోనే సాహిబ్జాదా ఫర్హాన్ 18 సిక్స్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ ఎడిషన్‌కు ముందు వరకు అత్యధిక సిక్స్‌లు రికార్డు మరో విండీస్ ప్లేయర్ నికోలస్ పూరన్ పేరిట ఉండేది. అతను టీ20 ప్రపంచ కప్2024లో 17 సిక్స్‌లు కొట్టాడు. కాగా ఈ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఫర్హాన్ (383) తొలి స్థానంలో ఉన్నాడు. అతడి ఖాతాలో 18 సిక్సర్లు, 37 ఫోర్లు, రెండు సెంచరీలు ఉన్నాయి. అలానే హెట్‌మయెర్ 248 పరుగులతో నాలుగవ స్థానంలో ఉన్నాడు. అతడు ఏడు ఇన్నింగ్స్‌లలో 41.33 సగటు, 86.46 స్ట్రైక్ రేట్‌తో ఉన్నాడు. మొత్తంగా హెట్‌మయెర్ పవర్ హిట్టింగ్ వెస్టిండీస్ విజయాలకు కీలక పాత్ర పోషించింది. అత్యధిక సిక్స్‌ల రికార్డుతో హెట్‌మయెర్ టీ20 ప్రపంచ కప్ చరిత్రలో మరో మైలురాయిని అందుకున్నాడు.

**టీ20 వరల్డ్ కప్ ఒకే ఎడిషన్‌లో అత్యధిక సిక్స్‌లు**

2026: షిమ్రోన్ హెట్‌మయెర్ (వెస్టిండీస్)-19
2026: సాహిబ్జాదా ఫర్హాన్ (పాకిస్థాన్) -18
2024: నికోలస్ పూరన్ (వెస్టిండీస్) -17
2012: క్రిస్ గేల్ (వెస్టిండీస్) -16
2024: రహ్మనుల్లా గుర్బాజ్ (అఫ్గానిస్థాన్) - 16


చైతన్య రథం
సినిమా



# చిల్‌అవుట్ మూడ్‌లో ఉస్తాద్

పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో శ్రీలీల ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న మూవీనుంచి ఇప్పటికే లాంచ్ చేసిన దేఖ్ లేంగే సాలా, ఆరా ఆఫ్ ఉస్తాద్ పాటలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మేకర్స్ ఏదోక ప్రమోషనల్ మెటీరియల్ రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నారు. తాజాగా రిలీజ్ చేసిన లుక్‌లో ఉస్తాద్ భగత్ సింగ్‌గా పవన్ కల్యాణ్ తన దైన స్టయిల్‌లో చైర్‌పై కూర్చొని ఛిల్ అవుట్ మూడ్‌లో ఉండటం చూడొచ్చు.

ఈ స్టిల్ చూస్తుంటే అభిమానులు ఆశించే ఎంటర్‌టైన్‌మెంట్ ఉస్తాద్ భగత్ సింగ్‌లో పుష్కలంగా ఉండబోతున్నట్టు హరీష్ శంకర్ హింట్ ఇచ్చేస్తున్నాడు. తాజా లుక్ అభిమానులు, మూవీ లవర్స్‌లో మరింత హైప్ పెంచేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన ఉస్తాద్ భగత్‌సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్‌సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్‌గంజ్, ఓల్డ్ సిటీ. ఈసారి పర్‌ఫార్మెన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. గబ్బర్‌సింగ్‌లాంటి బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మార్చి 26న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.






# ప్రకాష్‌రాజ్‌ను తప్పించినట్టేనా?

ప్రభాస్‌నుంచి రానున్న బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో మోస్ట్ అవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ స్పిరిట్. యానిమల్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా డైరెక్ట్ చేస్తున్న మూవీ షూటింగ్ ఇప్పటికే మొదలైంది. కాగా చిత్రంలో విలక్షణ నటుడు ప్రకాశ్‌రాజ్ కీలకపాత్రలో నటిస్తున్నట్టు వార్తలొచ్చాయి. అయితే స్పిరిట్ షూటింగ్‌ను తాను ఇంకా మొదలు పెట్టలేదని క్లారిటీ కూడా ఇచ్చాడు ప్రకాశ్‌రాజ్. ఇదిలావుంటే మరోవైపు ఎవరూ ఊహించని విధంగా బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ లుక్‌ను షేర్ చేశారు. ఈ నేపథ్యంలో తాజా పుకారు ఒకటి నెట్టింట వైరలవుతోంది. మేకర్స్ ప్రకాశ్‌రాజ్ పేరు ట్యాగ్ చేయకపోయే సరికి దాదాపు స్పిరిట్‌నుంచి తప్పుకున్నట్టేనంటూ కొత్త వార్త తెరపైకొచ్చింది. రాజకీయాలకు సంబంధించిన ప్రకాష్‌రాజ్ కామెంట్స్ సినిమాపై ప్రభావం చూపించే అవకాశముందని సందీప్‌రెడ్డి వంగా ఇప్పటికే చెప్పాడట. అయితే దీనికి సంబంధించి ప్రకాశ్‌రాజ్ నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతో సినిమానుంచి ప్రకాశ్‌రాజ్‌ను తప్పించి వివేక్ ఒబెరాయ్‌ను తీసుకున్నట్టు వార్తలొస్తున్నాయి. కానీ ఈ వార్తలపై మేకర్స్‌నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఈ మ్యాటర్‌పై మేకర్స్ మాత్రం సెలెన్స్‌ను మెయింటైన్ చేస్తున్నారు. మరి రానున్న రోజుల్లో ఈ న్యూస్‌పై ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. హై ఓల్టేజీ కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో యానిమల్ ఫేం తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. భద్రకాళి పిక్చర్స్, టీ సిరీస్‌తో కలిసి సంయుక్తంగా తెరకక్కిస్తున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రాణే సంగీతం అందిస్తున్నాడు. స్పిరిట్‌లో పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ (డాన్ లీ) మడాంగ్ సియోక్ విలన్‌గా నటిస్తున్నాడు.

# టాక్సిక్‌కు కొత్త కిక్కు 'తబాహి'

కన్నడ రాకింగ్ స్టార్ యష్‌నుంచి రానున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్'. డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం యష్ కెరీర్‌లో మరో మైలురాయి అంటున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌తో సినిమాపై హైప్ అమాంతం పెరిగితే.. తాజాగా ఫస్ట్ సింగిల్ 'తబాహి' ఆడియో విడుదలతో మరింత హైప్ కనిపిస్తోంది. అయితే, విజువల్ ప్రెజెంటేషన్ కోసం ఎదురు చూసిన అభిమానులకు అది లేకపోవడం చిన్న నిరుత్సాహమే. ఈ సాంగ్‌ను పాన్ ఇండియా స్థాయిలో అన్ని ప్రధాన భాషల్లో విడుదల చేశారు. మ్యూజిక్‌లో యాక్షన్ మూడ్, ఎమోషనల్ అండర్‌టోన్ కలగలిపిన శైలి కనిపిస్తోందని సంగీత ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. 'టాక్సిక్'లో యష్‌కు జోడీగా కియారా అద్వాని నటిస్తుంటే, కీలక పాత్రల్లో నయనతార, హ్యూమాఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్, టోవినో థామస్ తదితరులు నటిస్తున్నారు. ఈ తారాగణం సినిమాపై మరింత అంచనాలను మరింత పెంచుతోంది. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు ప్లాన్ చేస్తున్నారు.




# ఉగాదికి విశ్వంభర గ్లింప్స్?



చిరంజీవి 'విశ్వంభర'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. 'బింబిసార'తో ప్రత్యేక గుర్తింపు పొందిన దర్శకుడు వశిష్ట.. ఈ సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. త్రిష, ఆషిక రంగనాథ్ హీరోయిన్లు. సంగీతాన్ని ఎంఎం కీరవాణి సమకూరుస్తున్నారు. విజువల్‌గా తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక సాంకేతికతతో సినిమా రూపొందిస్తున్నారు. షూటింగ్ పూర్తయినప్పటికీ 'విశ్వంభర' విడుదల కొంతకాలంగా వాయిదా పడుతోంది. అందుకు కారణం విజువల్ ఎఫెక్ట్స్ పనులేనని తెలిసిందే. ఇక తాజా సమాచారం ప్రకారం ఉగాది సందర్భంగా 'విశ్వంభర' స్పెషల్ గ్లింప్స్ విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. అదే గ్లింప్స్‌తోపాటు అధికారిక రిలీజ్ డేట్ ప్రకటించే అవకాశముందన్న ప్రచారం జరుగు తోంది. ఇప్పటికే టీజర్‌తో మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈ చిత్రం, కొత్త గ్లింప్స్‌తో అంచనాలను మరింత పెంచే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# 'థాంక్యూ మై ఫ్రెండ్.. అంటార్కిటికాలో కలుద్దాం'

ప్రియాంక చోప్రా నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'ది బ్లఫ్' తాజాగా అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదలై ఆదరణను సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రంపై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. తాజాగా నటుడు మహేశ్‌బాబు, రాజమౌళి సినిమాపై రివ్యూ ఇచ్చారు. ప్రియంక చాలా బాగా చేసిందని ప్రశంసించారు. "ది బ్లఫ్.. యాక్షన్, ఎమోషన్స్ అన్నీఉన్న సినిమా.ప్రియాంక అదరగొట్టింది. అద్భుతమైన నటనతో అన్ని సన్నివేశాల్లో బాగా నటించింది. ఈ చిత్రంలో భాగమైన వారందరికీ నా అభినందనలు"అని మహేశ్ తన పోస్టులో రాసుకొచ్చారు. దీనికి ప్రియాంక స్పందిస్తూ పెట్టిన రిప్లై అందరినీ ఆకట్టుకుంటోంది.థాంక్యూ మై ఫ్రెండ్.. అని మహేశ్‌కు రిప్లై పెట్టిన ఆమె.. త్వరలోనే అంటార్కిటికాలో కలుద్దాం అన్నారు. దీంతో 'వారణాసి' తర్వాత షెడ్యూల్ అక్కడ జరగనుందని అభిమానులు పోస్టు పెడుతున్నారు. చాలా రోజుల తర్వాత 'వారణాసి' అప్డేట్ వచ్చిందని సంబర పడుతున్నారు. 'ది బ్లఫ్'పై దిగ్గజ దర్శకుడు రాజమౌళి కూడా పోస్ట్ పెట్టారు. "వెంటవెంటనే హావభావాలు మార్చే సన్నివేశాల్లో గొప్పగా నటించడం కొంతమంది హీరోయిన్లకే సాధ్యం. ప్రియాంక అలాంటివారిలో ముందుంటారు. 'ది బ్లఫ్' ఆమె ప్రతిభకు మరొక నిదర్శనం. ఇందులో చాలా యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయి. పూర్తిగా ఆస్వాదించాను" అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా 'వారణాసి' తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. అందులో మందాకిని పాత్రలో ప్రియాంక నటిస్తున్నారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.



## ఆకట్టుకుంటున్న సాం.సు.సు ట్రైలర్

మీది క్రిమినల్ ఫ్యామిలీ అని ఒకరంటే.. కాదు కళాకారుల కుటుంబమని మరొకరు అంటున్నారు. ఇంతకీ వీళ్లది ఎలాంటి ఫ్యామిలీయో తెలియాలంటే 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సినిమా చూడాల్సిందే. శివాజీ, లయ ప్రధానపాత్రల్లో సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం మార్చి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోన్న ఒక డైలాగులో మొదలైన ఆ వీడియో ... మీ ఒరిజినాలిటీ నాకు మాత్రమే తెలుసంటూ అలీ చెప్పే డైలాగుతో ఆసక్తిగా ముగిసింది. ఆ ట్రైలర్‌ను మీరూ చూసేయండి..






# సూర్య ప్రాజెక్టు.. విశ్వనాథ అండ్ సన్స్

సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో సినిమా రానున్న విషయం తెలిసిందే. నేడు ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. 'సూర్య 46'గా ప్రచారంలో ఉన్న చిత్రానికి 'విశ్వనాథ్ అండ్ సన్స్' అనే ఆసక్తికర టైటిల్ను ఖరారు చేశారు. సూర్య చిన్న బాబును ఎత్తుకొని పాల డబ్బాతో ఉన్న ఓ పోస్టర్ను పంచుకున్నారు. పూర్తిస్థాయి కుటుంబ కథా చిత్రంగా ఇది రానున్నట్లు వెల్లడించారు. ఈ జులైలో దీన్ని విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'లక్కీ భాస్కర్' వంటి హిట్ సినిమా తర్వాత వెంకీ దర్శకత్వంలో రానున్న ప్రాజెక్ట్ కావడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలను సూర్య వింటేజ్ లుక్ రెట్టింపు చేసింది. ఈ సినిమాలో సూర్యకు జోడీగా మమితా బైజు నటిస్తున్నారు. రవీనాటాండన్, రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.